VISALAANDHRA Phone No. 5301 ★★ Regd No. 203

ఉదయం

విశాలాంధ్ర

విశాలాంధ్ర

	సాధారణ పోస్టు	పోస్టుద్వారా
వెంట	రూ. 4.62	రూ. 5.00
3 నెలలకు	13.38	15.00
6 నెలలకు	27.72	30.00
సంవత్సరమునకు	55.44	60.00

దినపత్రిక 15 పైసలు

ఆదివారం సంచిక 13 పైసలు

చందావివరాలు

సంపుటి 21 సంచిక 109

విజయవాడ 15-7-71 గురువారం

6 పేజీలు 15 పై.



కమల్ ప్రొడక్ట్స్
బొంబాయి 64 (బి.)

గుంటూరులో రెండు బ్యాంకుల పెరాన్: 150 మంది అరెస్టు

కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘాల ఆధ్వర్యాన ప్రత్యక్ష కార్యాచరణ

పేదలకు ఉదారంగా రుణాలుయివ్వాలనీ, పరపతి విధానం మార్చుచేయాలనీ డిమాండ్

గుంటూరు, జూలై 14

కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం పిలుపు నందుకుని యీ రోజు పట్టణంలో 200 మంది కార్యకర్తలు రెండు బ్యాంకులను ఘెరావ్ చేసిన సందర్భంగా 150 మందిని అరెస్టు చేశారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ అర్గనైజింగ్ కమిటీ, తాలూకా రైతుసంఘం, ఎ. పి. టి. యు. సి. అనుబంధ కార్మిక సంఘాల వాయకత్వాన ఉదయం 9 గంటలకు 300 మందికార్యకర్తలు పట్టణకమ్యూనిస్టుసమితి కార్యాలయంనుండి బ్యాన్లు, ఎఱ్ఱజెండాలు చేబూని పూర్తిరంగుగా బ్యాంకుల ఘెరావ్‌కు బయలుదేరారు. ఈ విధంగుకు పట్టణ కమ్యూనిస్టుపార్టీ అర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ వట్టూరి గంగాధరరావు వాయకత్వం వహించాడు.

బ్యాంకుల పరపతి విధానాన్ని మార్చాలి, పేదరైతులు, వ్యవసాయ కార్మికులు, రిక్షా డ్రైవర్లకు అప్పు లివ్వాలి. కమ్యూనిస్టుపార్టీ వర్ధిల్లాలి అనే నినాదాలిస్తూ కార్యకర్తలు ఉరేగింపు చేస్తూ ఉన్న. స్టాలైట్ సెంటర్, మార్కెట్ మీదుగా కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంకు వద్దకు చేరుకున్నారు. ఇండియన్ నేషనల్ బ్యాంకు ఘెరావ్ జరిగింది.

ఘెరావ్ సందర్భంగా రెండు బ్యాంకులలో పనిచేస్తున్నవారు పనిచేయకుండా అడ్డుకోవటం జరిగింది. ఘెరావ్‌వలన రాకపోకలన్నీ నిలిచిపోయాయి. చిన్నకుర్రవాళ్ళు అల్లరిచేయకుండా పోలీసులు జాగ్రత్తపడ్డారు. ఘెరావ్ సందర్భంగా రెండు బ్యాంకులకు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఆ రోజు మధ్యాహ్నం పట్టణంలో పనిచేస్తున్నవారు ఇళ్ళకు తిరిగి వెళ్ళలేక వెనక్కు తిరిగి పోయారు.

ఘెరావ్ సందర్భంగా రెండు బ్యాంకులలో పనిచేస్తున్న నాయుడు పోలీసులు అక్కడే కావలాగా వున్నారు. చివరకు 12.10 గంటల సమయంలో 150 మంది కార్యకర్తలను అరెస్టుచేసి కొత్తపేట పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళారు.

ఇండియన్ నేషనల్ బ్యాంకువద్ద జరిగిన ఘెరావ్‌కు గుంటూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామశ్యామ్యయ్య, రైతు సంఘం కార్యదర్శి శ్రీ కె. వైరాగి, ముప్పిడి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వీ. కోటేశ్వరరావు, రిక్షా డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి, శ్రీ కె రామచంద్రరావు, పట్టణ పోగాకు ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీరామానుజాచారినాయకత్వం వహించారు.

ఆంధ్రబ్యాంకువద్ద జరిగిన ఘెరావ్‌కు పట్టణ మరియు కార్మికసంఘం కార్యదర్శి శ్రీ జి. వి కృష్ణారావు, పొగాకు కార్మిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. చెన్నయ్య, గుంటూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జొన్నల శివారెడ్డి, హేమలతాచెన్నారెడ్డి కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, యువజన నాయకులు శ్రీ రామ్మూర్తి నాయకత్వం వహించారు.

జగ్గయ్యపేటలో

జగ్గయ్యపేటలో ఈరోజు 50 మంది స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ కార్యాలయం ముందు పికెటింగ్ జరిపారు.

దాదాపు గంటన్నరసేపు పికెటింగ్ జరిగిన అనంతరం పోలీసులు వీరి నందరినీ అరెస్టుచేసి తీసుకెళ్ళారు.

నరేంద్ర అమిత్ ప్రభృతుల నిర్బంధం

తరువాత 42 మంది కార్యకర్తలను వదిలి పెడి మిగతా ఎనిమిదిమంది శ్రీయుతులు వి. నరేంద్ర, షేక్ అమీర్, జి. ముత్తు బిరాం, షేక్ బాబు, షేక్ నాగుల్ మీరా, పిళ్ళారాదా సన్నాయి, నిమ్మని రాములు, మెకల గాంధీలను నిర్బంధంలోనే వుంచారు.

ఢిల్లీ-విజయవాడ స్పీడు కోచ్

న్యూఢిల్లీ, జూలై 13

న్యూఢిల్లీ, విజయవాడల మధ్య నడ్చే రోజువారీ-మరియు ఎక్స్‌ప్రెస్ త్రైమాసిక పరిశీలన కోచ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ స్పీడ్‌కోచ్‌లో 75 మందికి స్థానం లభిస్తుంది. ఆ రోజు నుండి వస్తు క్లాసు, తక్కువ క్లాసు బోగీ రద్దు చేయబడుతుంది.

మత సంస్థల నిషేధానికి బిల్లు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మంత్రి శ్రీ మీర్దా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 14

మత సంస్థను నిషేధించడానికి అవసరమైన చట్టాన్ని రూపొందించే విషయమై ప్రభుత్వ న్యాయశాఖ ఆలోచిస్తున్నదని హోంశాఖ సేట్ మంత్రి శ్రీ రాజ్ మీరాన్ మీర్దా ఈ రోజు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

మా సిద్ధాంత కార్యకలాపాలను బట్టి ఈ చట్టం పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అయన చెప్పారు.

మతకక్షలూ మూలంగా తలెత్తిన కేసులను పరిష్కరించడానికి కేంద్రం అధ్యక్షతన సంవత్సర కోర్టులను ఏర్పాటు చేయాలని సభ్యుడు శ్రీ రాజేష్ చేసిన సూచనను మంత్రి శ్రీ మీర్దా తోసిపుచ్చారు.

ముస్లిం శరణార్థులు

బంగ్లాదేశ్ నుంచి వచ్చిన 30.40 మంది ముస్లింలిగ్ శరణార్థులు ఢిల్లీలోని వాళ్ళ హైకమిషన్ కార్యాలయం అవరణలోవున్న విషయం ప్రభుత్వానికి తెలుసా, భారత్‌లో మత కక్షలూ లేవని రుజువుకోసమే దురుద్దేశంతోనే వాళ్ళ హైకమిషన్ అధికారులు ముస్లింలిగ్ శరణార్థులను అక్కడ మిన్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ సూటిగా ప్రశ్నించారు.

అప్రస్తుత సమాధానం చెప్పాలంటే సభ్యుడు మరొక నోటీసు ఇవ్వాలని మంత్రి కోరారు.

మతకక్షలూ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర హోం మంత్రిత్వశాఖతో ఒక ప్రత్యేకశాఖను ఏర్పాటుచేస్తారా అని శ్రీ విశ్వనాథన్ ప్రశ్నించగా, అలాంటి అవకాశమేదీలేదని మంత్రి సమాధానం చెప్పారు.

మతకక్షలూ నివారణకానికి తీసుకోవలసిన చర్యలగూర్చి విపక్షాలు కేంద్ర హోం మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతూనే వున్నాయని, అలాగే తెలిపినట్లు మంత్రి శ్రీ మీర్దా చెప్పారు

అ లేఖల ప్రతిపాదనలను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయని కూడా అయన తెలిపారు.

మతకక్షలూ లేకుండా వ్యవస్థీకరించుకుందా వుండడానికి అవి తలెత్తిన వెంటనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, అ విషయమై శక్తివంతి వుపయోగించడంలో వెనుకాడరాదని హోం మంత్రిత్వశాఖ రాష్ట్రాలకు తెలిపిందని అయన వివరించారు.

రాష్ట్రానికి కేంద్రం తాంటిచేయి

(ఢిల్లీ విలేకరి)

న్యూఢిల్లీ, జూలై 14

1971 లో గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లో ముప్పు కాలువల ఎత్తకాలు విస్తరించడానికి 3 కోట్లు దుణంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగత మేనెలలో కేంద్ర ఆర్థికమంత్రి విజ్ఞప్తి చేశారు.

అయితే అప్పుడూ ఆర్థిక సహాయం అందజేయడం సాధ్యంకాదని కేంద్రం తెలిపినట్లు ఇరిగేషన్‌శాఖ డిప్యూటీ మంత్రి ఇచ్చిన సమాధానం ఈ పత్రిక పేర్కొన్నది.

కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో ముప్పు కాలువల ఎత్తకాలుకూడా 1961 లో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రు. 3 కోట్లు మంజూరు చేసింది.

రామ్‌గిరి బంగారు గనుల్లో తిరిగి త్రవ్వకాలు

హైదరాబాద్, జూలై 14

అనంతపురంజిల్లాలోని రామ్‌గిరి బంగారు గనులనుండి బంగారాన్ని వెలికితీసే కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించడం జరుగుతుందని గనులు, భూగర్భశాఖ డైరెక్టరు శ్రీ యు. యస్. దీక్షితులు నేడిక్కడ తెలియజేశారు.

రామగిరివద్ద జూన్ 13 వ తేదీన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం చేయడం జరిగిందని చెప్పారు.

రామగిరి బంగారు గనులు 14 కిలోమీటర్ల పొడవు, 1.5 కిలోమీటర్ల వెడల్పున వ్యాపించి వున్నాయని చెప్పారు

ఈ ప్రాంతంలో కొంత భాగాన్ని భారత భూగర్భ పరిశోధనశాఖ అధికారులు సర్వే జరిపారని, సర్వే జరిపిన ప్రాంతంలో 1.38 లక్షల టన్నుల ముడిబంగారం వున్నట్లు తేలిందన్నారు. ప్రతి టన్నులో 5.7 గ్రాముల స్వచ్ఛమైన బంగారం లభించగలదని అన్నారు.

కేరళలో విద్యుదీకరణ

ఎర్నాకులం, జూలై 14

నల్గొండ ప్రణాళికాశాఖకు దామోదరంపై అన్ని గ్రామాలను విద్యుద్దీప్తి పొందించాలని ప్రతిపాదించినట్లు కేరళ విద్యుద్శక్తి శాఖను తాత్కాలికంగా చూస్తోన్న మంత్రి శ్రీ సి. యస్ శ్రీనివాసన్ నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

"అమెరికా చర్య క్షమించరానిది" "న్యూయార్క్ టైమ్స్" వ్యాఖ్య

న్యూయార్క్, జూలై 14

పాకిస్తాన్‌కు అయుధ సరఫరా కొనసాగిస్తున్న అమెరికా ప్రభుత్వాన్ని "న్యూయార్క్ టైమ్స్" నేడు తీవ్రంగా విమర్శించింది.

తూర్పుబెంగాల్లో పాక్ సైనికుల అకృత్యాలు కొనసాగిస్తున్న దృష్ట్యా పాకిస్తానుకు అవసరమైన ఆయుధ సహాయాన్ని కొనసాగించడం క్షమించరానిదనీ పేర్కొన్నది గత నెలలో ప్రపంచ బ్యాంకు అందజేసిన విడిది తూర్పు బెంగాల్లో పాక్ సైనికులు కొనసాగిస్తున్న దురాగతాలకోసం త్రివంగా ఖండించి వుండవలసి వచ్చిందని పేర్కొన్నది.

ఇస్లామాబాద్‌లోని యాహ్యాఖాన్ సైనిక ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని కొనసాగిస్తున్న అమెరికా విధానాన్ని ప్రపంచ బ్యాంకు విడిదిక వ్యతిరేకించినదని తెలుపుతి

పాక్ అంగీకారం

న్యూఢిల్లీ, జూలై 14

తూర్పు బెంగాల్‌లో విముక్తి యోధులు రోడ్లను, రైలు వంతెనలను ధ్వంసం చేశారని, వాటిని బాగుచేయడం సహకరించ జేయడం జరగలేదని పాకిస్తాన్ నేడు అంగీకరించింది.

తూర్పు బెంగాల్‌లో రోడ్లు రవాణా సౌకర్యాలను పునర్నిర్మించడానికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వకపోవడమే కొనసాగుతున్నదని పాక్ రేడియో నేడు పేర్కొన్నది.

రాజ్యాంగ సవరణ బిల్లును ప్రస్తుత సమావేశంలోనే ఆమోదించాలి: పార్లమెంటరీకమ్యూనిస్టు పక్షం డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 14

రాజ్యాంగ సవరణ బిల్లును ఈ పార్లమెంటు సమావేశంలోనే ఆమోదించాలని పార్లమెంటులోని కమ్యూనిస్టుపక్షం నేడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

రాజ్యాంగ సవరణను ఈ పార్లమెంటు సమావేశంలోనే సమగ్రమైన బిల్లు తీసుకరావాలని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు చేసిన డిమాండ్‌ను కమ్యూనిస్టు ఎక్కిం పార్టీ బలపరిచింది.

ప్రభుత్వానికి సలహాలు యివ్వటానికి, బిల్లును పార్లమెంటులో ముద్రణకు పంపించడం వివిధ పార్టీలు, గ్రూపులకు చెందిన పార్లమెంటు సభ్యులతో ఒక చిన్న కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది.

కమ్యూనిస్టు ఎక్కి నాయకులు శ్రీ మాపిడ్ గుప్తా పార్టీ తరపున నేడిక్కడ విలేకరులకు వివరాలు చేశారు. రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడమేగాక, ఈ పార్లమెంటు సమావేశంలోనే ఆమోదించాలని శ్రీ గుప్తా కోరారు.

తమ పెమ్మెంటాదాన్ని సవివరమైన రీతిలో వివరిస్తూ వ్యాయాన మంత్రికి పంపిస్తారని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు ప్రధాని యిచ్చిన హామీని శ్రీ గుప్తా పట్టుపట్టి ఈ విషయాన్ని కేవలం న్యాయశాస్త్ర నిపుణుడికే వదిలిపెట్టవద్దని రాజ్యాలు

మరం కోరుతున్న సవరణ గూర్చి ముందుగా ధైర్యమైన అభిప్రాయానికి రావడం అవసరం. ఆ తరువాత దాన్ని చిందు,

మూడోవాదిలు రూపం కర్రింతవలసిందిగా విజ్ఞప్తిని కోరవచ్చు" అని శ్రీ గుప్తా సూచించారు.

విదేశీ ద్రవ్యవాడకం

న్యూఢిల్లీ, జూలై 14

దేశంలో విదేశీ మారక ద్రవ్యం వాడకంపై న, ఐ. డి విదేశీకను వళకు పరిశీలించాలన్న పరిశ్రమల డిమాండ్‌ను నేడు లోక్‌సభలో హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పంత్ తిరస్కరించారు.

తాజావార్త

పాట్నా, జూలై 14

బీహార్ లో శ్రీ బోలా పాశ్వాన్ శాస్త్రి నాయకత్వాన గల ప్రగతిశీల విధాయక్ జన్ పక్షం ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ తన మద్దతును ఉపసంహరించింది.

మతసంస్థల నిషేధానికి బిల్లు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మంత్రి శ్రీ మీర్దా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 14

మత సంస్థను నిషేధించడానికి అవసరమైన చట్టాన్ని రూపొందించే విషయమై ప్రభుత్వ న్యాయశాఖ ఆలోచిస్తున్నదని హోంశాఖ సేట్ మంత్రి శ్రీ రాజ్ మీరాన్ మీర్దా ఈ రోజు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

మా సిద్ధాంత కార్యకలాపాలను బట్టి ఈ చట్టం పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అయన చెప్పారు.

మతకక్షలూ మూలంగా తలెత్తిన కేసులను పరిష్కరించడానికి కేంద్రం అధ్యక్షతన సంవత్సర కోర్టులను ఏర్పాటు చేయాలని సభ్యుడు శ్రీ రాజేష్ చేసిన సూచనను మంత్రి శ్రీ మీర్దా తోసిపుచ్చారు.

ముస్లిం శరణార్థులు

బంగ్లాదేశ్ నుంచి వచ్చిన 30.40 మంది ముస్లింలిగ్ శరణార్థులు ఢిల్లీలోని వాళ్ళ హైకమిషన్ కార్యాలయం అవరణలోవున్న విషయం ప్రభుత్వానికి తెలుసా, భారత్‌లో మత కక్షలూ లేవని రుజువుకోసమే దురుద్దేశంతోనే వాళ్ళ హైకమిషన్ అధికారులు ముస్లింలిగ్ శరణార్థులను అక్కడ మిన్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా, అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ సూటిగా ప్రశ్నించారు.

అప్రస్తుత సమాధానం చెప్పాలంటే సభ్యుడు మరొక నోటీసు ఇవ్వాలని మంత్రి కోరారు

మతకక్షలూ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర హోం మంత్రిత్వశాఖతో ఒక ప్రత్యేకశాఖను ఏర్పాటుచేస్తారా అని శ్రీ విశ్వనాథన్ ప్రశ్నించగా, అలాంటి అవకాశమేదీలేదని మంత్రి సమాధానం చెప్పారు.

మతకక్షలూ నివారణకానికి తీసుకోవలసిన చర్యలగూర్చి విపక్షాలు కేంద్ర హోం మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతూనే వున్నాయని, అలాగే తెలిపినట్లు మంత్రి శ్రీ మీర్దా చెప్పారు

అ లేఖల ప్రతిపాదనలను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయని కూడా అయన తెలిపారు.

మతకక్షలూ లేకుండా వ్యవస్థీకరించుకుందా వుండడానికి అవి తలెత్తిన వెంటనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, అ విషయమై శక్తివంతి వుపయోగించడంలో వెనుకాడరాదని హోం మంత్రిత్వశాఖ రాష్ట్రాలకు తెలిపిందని అయన వివరించారు.

శరణార్థులకు అరబ్ రిపబ్లిక్ ఆహార సరఫరా

కైరో, జూలై 14

తూర్పుబెంగాలీ నుంచి భారత్‌కు వచ్చిన శరణార్థులకు సహాయ కార్యక్రమాలకు అహార పదార్థాలను సరఫరా చేయాలని అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు విన్నారాక్ ఇక్కడి అధికారయితగా తెలియచేసింది.

విన్న సమావేశమైన మంత్రివర్గంలో ఈ నిర్ణయం తీసుకోబడింది. అయితే సహాయం వివరాలు తెలియలేదు.

తూర్పుబెంగాల్‌లో పాకిస్తాన్ సైనికులు జరుపుతున్న హత్యాకాండ పరిణామం, అధిక సంఖ్యలో శరణార్థులు భారత్‌లోకి ప్రవేశించారని యు ఎ ఆర్. గమనించింది.

గత మాసంలో యు ఎ. ఆర్. ప్రభుత్వం శరణార్థులకు సహాయంగా 30 లక్షల మంది విరోధక ఇంజెక్షన్లు, కలరా విరోధక ఇంజెక్షన్లను భారతకు పంపింది.

సమకాలీన చరిత్రలో ఇంతటి దారుణ మారణ హోమంపై ప్రపంచ అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా ఆల్ అహ్రం పత్రిక సంపాదకులు అరబ్ ప్రభుత్వానికి గట్టిగా విజ్ఞప్తి చేశారు

తూర్పు బెంగాల్‌లో అంతర్యుద్ధం, భారత దేశంలోకి 60 లక్షలమంది శరణార్థులు ప్రవేశించడం, ఉపఖండంలో అంతర్జాతీయ సంఘర్షణకు నూతన కేంద్రంగా తయారయే ప్రమాదం ముందని కైరోనుంచి వెలువడే మరో పత్రిక "కోస్ ఆల్ యూసఫ్" గత సోమవారం ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

పాకిస్తాన్ నుంచి వస్తున్న ప్రమాదం అన్న శీర్షిక క్రింద ఈ పత్రిక సంపాదకులు ఒక వ్యాసం ప్రాస్తూ ప్రస్తుత విపత్కర పరిస్థితులకు, బెంగాలీ ప్రజలకు అకారణంగా విధ్వంసం చారణమని పేర్కొన్నారు.

తూర్పు బెంగాల్‌లో జరుగుతున్న హత్యాకాండను నిలుపుచేయటంలో ఐ. రా. ఎ. ఇతర అగ్ర రాజ్యాలు విఫలమైనవని ఆ పత్రిక పేర్కొంది. భారత లోకసభలో వెల్లడించారు.

కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో ముప్పు కాలువల ఎత్తకాలుకూడా 1961 లో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రు. 3 కోట్లు మంజూరు చేసింది.

"బ్లాక్ బిల్లు" నిరోధానికి కేంద్ర మంత్రి జోక్యం

కార్మిక శాఖా మంత్రి శ్రీ భాడిల్కర్‌కు ఎ.పి.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ గౌడ్ డిమాండ్

హైదరాబాద్, జూలై 14

పరిశ్రమల సంబంధాల కమిషన్ ప్రస్తుత కాలపరిధి సమావేశంలో రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి సంజీవరెడ్డి ప్రవేశపెట్టనుంది. బిల్లును చేయరసినట్లుగా కేంద్ర కార్మిక వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎస్. కె. భాడిల్కర్‌ను ఎ. పి. టి. యు సి (ప్రధాన కార్యదర్శి) డాక్టర్ రాజబహదూర్ గౌడ్ డిమాండ్ చేశారు.

శ్రీ భాడిల్కర్‌కు ఇటీవల డాక్టర్ గౌడ్ ఒక లేఖ రాస్తూ బిల్లును వాపస్తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పారిశ్రామిక సంబంధాల కమిషన్, యూనియన్‌ల గుర్తింపు విధానం, కార్మికుల అక్రమ తర్యలు అనుబంధ వారి విషయాలపై జారీయయ లేబర్ కమిషనర్ చేసిన ముఖ్యమైన సిఫార్సులను ఎ టి. యు. సి. యు. టి యు సి. సి టి యు హెచ్. యు. ఎస్. హెచ్. యు. సి లతో పాటు ఐ ఎన్. టి. యు సి. లాంటి ఒక వర్గం వ్యతిరేకించిన విషయాన్ని డాక్టరు గౌడ్ తన లేఖలో గుర్తు చేశారు.

దేశంలో మారుతున్నటువంటి పరిస్థితులదృష్ట్యా పారిశ్రామిక సంబంధాల విషయమై విస్తృత మౌలిక సూత్రాలను రూపొందించడానికి శ్రీ భాడిల్కర్ వివిధ రెడ్ యూనియన్ల సెంటర్లతో చర్చలు జరుపుతున్నారు. అయితే రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డికి కేంద్రమంత్రి ప్రయత్నాలు ఎంతవరకు పరిస్థితులో వేచి చూసే ఓపిక లేదు. తనవారిగ తమ పోరాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

బిలరోవి ముఖ్యమైన అంశాలను వివరించి అనంతరం డాక్టర్ గౌడ్ తన లేఖలో ఇలా

(మిగతా 2 వ పేజీలో)

రెండో ప్రపంచయుద్ధ బీభత్సాన్ని తలపించే బంగ్లా మారణకాండ

ప్రపంచబ్యాంక్ ప్రతినిధి ప్రత్యక్ష కథనం

న్యూయార్క్, జూలై 13

"బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు ధ్వంసం అయి, శిథిలావస్థలో వున్నాయి. ప్రజలు భీతావహులై వున్నారు. చిగ్రాంతులయివున్నారు. నిస్పృహులయి అచేతనంగా పడివున్నారు. ఆ దృశ్యం అణుయుద్ధం జరిగిన మరుసటిరోజు ఉదయాన్ని తలపిస్తున్నది" అని తూర్పుబెంగాల్‌లో నిర్వర్తించి వచ్చిన ప్రపంచ బ్యాంకు పబ్బుడు అడిసన్ బెడో హెచ్ తన ప్రత్యక్ష కథనంలో పేర్కొన్నాడు.

కుస్తియా. రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్రదేశాల దాడుల అనంతరం జర్మనీవట్టడాన్ని పోలివున్నది. 30 శాతం ఇళ్ళు, షాపులు, బ్యాంకులు, యింకా యితర భవనాలు పూర్తిగా నాశనమయ్యాయి. శిథిలాల ఎక్కడనే ప్రజలు జర్జర్రి పుర్నారు. అయుయుద్ధం జరిగిన మరుసటిరోజు ఉదయాన్ని ఆ దృశ్యం మాకనిపించింది. అహారం అమ్మేషాపు ఎక్కడ వున్నదో చూపించవలసిందిగా అక్కడి ప్రజలను అడిగాను. దాదాపు గంటన్నరసేపు తిరిగినా, ఒక్కషాపుకూడా జీవనతలేదు. ఆ పట్టణం జనాభా 40 వేల మంది కి వేలకు తగ్గిపోయింది.

మేమా అక్కడకుపోయింది ఏప్రిల్‌లో. (సైన్యం ఢాకాలోప్రవేశించిన 20రోజుల అనంతరం) ఆ తరువాత కెన్నెడా, అరు ఇతర దేశాలు ఢాకాలో ప్రవేశించింది. సైన్యం ప్రవేశించినప్పుడు అక్కడ గట్టి ప్రతిఘటనే సుంకి వుంటే వచ్చును. విముక్తి యోధులు తిరుగుబాటు తరువాత సైన్యం తర్యలు ప్రారంభ మయ్యాయి. ఈ తర్యలు 12 రోజులపాటు జరిగాయి. ఈ తర్యలు అనంతరం దుస్థితియా పూర్తిగా నాశనమయి. చిత్రమే వ్యంగ్యా తయారయింది.

జెస్సూరు: జెస్సూరులో ప్రవేశించటంలోనే. ఇక్కడ సైన్యం తర్యలు మరింత కఠినంగా జరిగిన ప్రాంతంగా

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం కార్యక్రమాలు

హైదరాబాద్, జూలై 14

వచ్చే శనివారంనాడు ప్రారంభం కాబోయే ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం గతంలో ఎన్నడూ లేనంత దీర్ఘకాలంపాటు జరుగుతుందని తెలుస్తున్నది.

పద్దులను ఆమోదించిన శాసనసభ కార్యక్రమాల ప్రకటన ఒకటి. ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం జూలై 17 వ ప్రారంభమై సెప్టెంబరు 6 వ తేదీన ముగుస్తుంది. అదుపు రోజున ఆర్థికవిధేయక్ బిల్లును ఆమోదిస్తారు.

ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ఈ నెల 30 వ తేదీన 1971-72 సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను శాసనసభలో ప్రవేశ పెట్టారు.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం

(మిగతా 2వ పేజీలో)

సంస్మరణదినం



శ్రీ పాటిబండ్ల రఘుపతిరావు
మరణం: 4-7-1971.

పూజ్యులైన
శ్రీ పాటిబండ్ల రఘుపతిరావు
గారు దినం 4-7-71 నజానకీపురంలో మరణించారు. వారి సంస్మరణదినం 18-7-71 ఆదివారం అమ్మంగి జిల్లా పదిరిపాలూకాజానకీపురంలో జరుపబడును.

పాటిబండ్లరాజేంద్రప్రసాద్
" హరిప్రసాద్,
" రవికుమార్,
" గజేంద్రయ్య,
నల్లచెల వసంత కమల.



గమనిక

16-7-71 నుండి గుంటూరు-రంగమహల్లో

విద్యార్థుల దీర్ఘకాల పోరాట ఫలితం

డిగ్రీస్థాయిలో బోధనాభాషగా తెలుగును ప్రవేశపెట్టడంపట్ల విద్యార్థి నాయకుల హర్షం

హైదరాబాద్, జులై 14

డిగ్రీ స్థాయిలో తెలుగును బోధనాభాషగా ప్రవేశపెట్టడానికి ఆంధ్రప్రదేశ్‌లోని మూడు యూనివర్శిటీలు నిర్ణయించిన విషయంపట్ల అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ హర్షం ప్రకటిస్తూ, యీ విషయం విద్యార్థులు, ప్రగతిశీల విద్యావేత్తలు చిరకాలంగా కొనసాగిస్తున్న పోరాటం ఫలితమేనని ప్రకటించింది.

యూనివర్శిటీల నిర్ణయాన్ని స్వాగతించి, సమర్థవంతంగా అమలుచేయడానికి తక్షణమే ఈ క్రింది చర్యలను చేపట్టాలని అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

(1) ఉర్దూ, అదనపు మైనారిటీ భాషా విద్యార్థులు తమ మాతృభాషల్లో డిగ్రీస్థాయి విద్యాభ్యాసం కొనసాగించడానికి అవకాశాలను కల్పించాలి.

2. కాలేజీలు తెలుపడానికి ముందే తెలుగు ఉర్దూ భాషలలో పాఠ్య పుస్తకాలను ప్రచురించి వుంచాలి. పాఠ్య గ్రంథాలను కాలం చెల్లిన భాషలో కాక, వ్యావహారిక భాషలో రచించాలి.

3. బోధనాభాషను మార్చిన కారణంగా, ప్రభుత్వ కళాశాలల్లోకాని, ప్రైవేటు కళాశాలల్లో కాని ఒక్క ఉపాధ్యాయుని కూడా రిట్రెంచ్ చేయకోవడం ప్రభుత్వం హామీ ఇవ్వాలి.

4. మాతృభాషలో ఎట్లా బోధించిన విద్యార్థులకు వుద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వాలి.

పై ప్రతిపాదనలను అమలు పరచడంలో నిరంకుశాధికారులు, అడ్డుతగలవచ్చు కాబట్టి ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ హెచ్చరించింది.

ఏజెంట్లు కావలెను

మా 1972 క్యాలండర్లను అర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. పెద్ద అర్డరు - 40% కమీషన్. ఉచిత వివరాలకు క్రింది వారికి ఇంగ్లీషులో వ్రాయండి

PUSHPAM PROCESS
Post Box No. 123
SIVA KASI

గిత్త పోయినది

ది 11-7-71 న యీ గుర్తులుగల గిత్త పోయినది. నిలువు కొమ్ములు. తల తెల్లు మూడు అడుగుల దూరం, కుడి తెలుపు రంగు, కుడి కన్ను పుప్పు, మోచేతి మీద వెనుక సుడి, తోక పొడవు. ఈ గుర్తులుగల గిత్త దొరికినయెడల యీ క్రింది అడ్రసుకు అప్పగించిన తగిన బహుమతి యివ్వగలం.

వంగా గోపిరెడ్డి, చిన్నసంఘం.
రామవరప్పాడు, విజయవాడ-5

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ భద్రాచలం నార్త్ డివిజన్

వేలం నోటీసు

1971-72 CWC కూపులు మరియు 1970-71 వ సంవత్సరపు మిగిలియున్న కూపులు తి 20-7-1971 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు, భద్రాచలం నార్త్ డివిజన్ ఫారెస్టు ఆఫీసువద్ద జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే బహిరంగముగా వేలము చేయబడును. వేలము వివరములు, షరతులు భద్రాచలం నార్త్ డివిజను ఫారెస్టు ఆఫీసరువారి ఆఫీసు నుండి పొందవచ్చును.

జిల్లా ఫారెస్టు ఆఫీసరు
భద్రాచలం నార్త్ డివిజన్.

మార్క్సిస్టుపార్టీ రాజకీయ దురుద్దేశం

బేబీజాన్ విమర్శ

తిరువనంతపురం, జులై 13

మార్క్సిస్టుపార్టీ కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని అప్రతిష్ట నాల్గేయాలనే రాజకీయ దురుద్దేశంతో ఐక్య సంఘటన మంత్రివర్గ సభ్యులపై తరచుగా అవినీతి అరోపణలు చేస్తూండటం రెవెన్యూ మంత్రి శ్రీ బేబీజాన్ నేడు ఆ పార్టీని విమర్శించారు.

అచ్యుతమీనన్ ముఖ్యమంత్రిగా ఉండాలన్న మార్క్సిస్టులు చూడలేకపోతున్నారని, కేవలం బెదిరింపులు, దుష్ప్రచారం ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడంగాని, బలహీన పరచడం గాని చేయలేవని, తమ ఇష్టాలను సడలుకోవట్లు చేయలేవని అన్నారు.

రెవెన్యూ, క్రైజిస్ డిమాండ్ ఎట్టుపై కేరళ శాసన సభలో జరిగిన చర్చకు సమాధానం యిస్తూ శ్రీ అచ్యుతమీనన్ నాయకత్వం క్రింద ప్రజాస్వామిక శక్తి అత్యంత లాభకరమైన భూసంస్కరణల సవరణచట్టం, నష్టపరిహారం యివ్వకుండా ప్రైవేటు అటవులను జాతీయం చేయడం, విదేశీయుల యాజమాన్యం క్రింద నిర్వహింపబడే కన్నన్ దేవన్ టీ కంపెనీ వద్ద నుండి భూములను తిరిగి తీసుకోవడం వగైరా విప్లవ పథకాలను అమలుజరుపుకోందని, పై చర్యలను సమర్థించడంగా మార్క్సిస్టులు వ్యతిరేకించలేరని అన్నారు. ప్రజల ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని తన్నుగా అవగాహన చేసుకోవటం ఒక విధమైన వాతావరణాన్ని సృష్టించేందుకు, ప్రజలలో గందరగోళం కలిగించేందుకు, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేసేందుకు మార్క్సిస్టులు ఆధారంలేని అరోపణలను చేస్తున్నారని అన్నారు.

భారత్ గ్రామాలపై పాక్ కాల్పులు

కరీంగంజ్, (అస్సాం) జులై 11

పాకిస్తాన్ సైన్యం నిన్న కాల్పులు జరిపిన ఫలితంగా భారత్ గ్రామాలలోని పెక్కు గృహాలపై తుపాకి గుండు పడాయి

ఇంగ్లాండేశ్ సిల్హెట్ జిల్లాలోని సరిహద్దు పట్టణం నుండి పాకిస్తాన్ సైన్యం భారత్ గ్రామాలపై కాల్పులు జరిపినదని నేడిక్కడకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

కరీంగంజ్ సరిహద్దు పొడుగునా పాకిస్తాన్ సైన్యం బంకర్లు నిర్మించింది.

నగర్‌వాలా కేసుకు సంబంధించిన పత్రాలు మాయం

న్యూఢిల్లీ, జులై 13

స్టేట్ బ్యాంకి రు. 60 లక్షల అపహరణ కేసులో కీలక విధింపబడిన ఆర్. యస్. నగర్‌వాలా కేసుకు చెందిన ఫైలులోని కొన్ని ముఖ్యమైన పత్రాలు మాయమై పోయినట్లు తెలియ వస్తోంది

నగర్‌వాలా చేసిన అప్పీలును జిల్లా సెషన్స్ జడ్జి జులై 16వ తేదీన తుదితీర్పుగా వాల్మాలాలను తీసుకొనున్నదృష్ట్యా, మాయమైన పత్రాలను గురించి తీవ్రంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

నెల్లూరులో 500 మంది వ్యవసాయకార్మికుల ప్రదర్శన: జిల్లాకలెక్టరుకు మెమోరాండం

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, జులై 14

నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఇచ్చట జరిగిన సదస్సు సందర్భంలో 500 మంది వ్యవసాయ కార్మికులు పూరేగింపుగా వెళ్ళి జిల్లాకలెక్టరుకు వ్యవసాయ కార్మికుల సమస్యలపై మెమోరాండం సమర్పించారు.

నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు తేది నెం 12 న నెల్లూరు పర్మనెంటు ఫండు ఆఫీసులో జిల్లా వ్యవసాయ కార్మికసదస్సుజరిగింది 500 మంది వ్యవసాయ కార్మికులు యీ సదస్సుకు హాజరైనారు.

శాసనసభ్యులు శ్రీ స్వర్ణ వేమయ్య అధ్యక్షత వహించారు అంతరిక్ష యాత్రికులు సోయుజ్ వీరులు, ప్రజా నాయకులు జాగర్లమూడి లక్ష్మీనారాయణ. పాటిబండ్ల రంగనాయకులు, మన్నెం వెంకటయ్యగారల అకాల మరణానికి యీ సమావేశం తమ శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు లేచినిలబడి జోహార్లర్పించారు.

కొలదొత్తి సభాధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య సదస్సు ప్రారంభ సందేశం వివరిస్తూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 24 ఏండ్లు గడిచినా గ్రామీణ వ్యవసాయ కార్మికుల స్థితి యింకా అధ్వాన్నంగానే వున్నదని, ఆర్థికంగానూ సాంఘికంగానూ యింతో వెనుకబడి వున్నదనేగాక, యెన్నో గ్రామాల్లో మంచినీటి వసతి కూడా లేకుండా దారుణంగా వున్నారని అన్నారు.

నెల్లూరు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. యల్లమందారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 24 ఏండ్లు గడిచినా అధికారంలో వున్నది భూస్వాముల జమీందార్ల పెట్టుబడిదార్ల ప్రభుత్వమే కాబట్టి యింతవరకు జరిగినసంతా ధనికులు మరింత ధనికులు కావడం. పేదలు మరింత పేదలుగా తయారుకావడం మాత్రమే జరిగిందని చెప్పారు.

దేశంలో వ్యవసాయ కార్మికసంఘం కమ్యూనిస్టుపార్టీ తరఫున రెండేండ్లుగా జరిగిన అందోళన భూ పోరాటంలో ఫలితంగా ప్రభుత్వం యింతవరకు ఒకటిన్నర లక్షల ఎకరాల బంజరుభూమిని పేదలకు ఎంపట్టాలివ్వడం జరిగిందనీ అయితే యింకా నేటికి జమీందార్ల భూస్వాముల దగ్గిరనే కొన్నికోట్ల ఎకరాల సాగుకు లాయకైన భూమి వున్నదనీ అందులో అలాంటి మిగులు భూములను పేదలు ఆక్రమించుకుని సాగుచేసుకునే పుద్యమం ప్రారంభించి వున్నారనీ సాగించినప్పుడే నిజమైన భూ సంస్కరణలు అమలు జరుగుతాయనీ పేర్కొన్నారు.

తమవరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య మాట్లాడుతూ కొత్త వెల్లంటి గ్రామ సమీపంలో రాక్షసి ఫలకుపడి గిరిగీసి భూస్వాములు దొంగవట్టాలు సృష్టించుకొని వున్న 600 ఎకరాల భూమిలో కొంతమేరకు జమీందారీ వ్యవసాయ కార్మికులు పేద రైతాంగంకలిసి ఖుంటుకం కలిసి వెంబడి పోరాటం సాగించాల్సిన అవసరమున్నదనీ అన్నారు.

నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ముత్యాల చిదంబరం, జిల్లా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ టి. నాయుడు కొమ్మూరు కాపలి తాలూకాల వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీయుతులు జిల్లాకు వందమంది బొరిగర్ల గంగయ్యగారలు కూడా మాట్లాడారు.

సాయంకాలం 500 మంది వ్యవసాయ కార్మికులతో టపునులో గొప్ప పూరేగింపు జరిగింది ఎర్రజెండాలతో అసీమునుండి పూరేగింపు బయలుదేరింది

ఊరేగింపు పిడ్డిబజారు చిన్నబజార్, ట్రంకురోడ్డులగుండా ఎర్రజెండాల రెపరెపలతో నినాదాలతో కలెక్టరు ఆఫీసు చేరుకున్నది. అక్కడి సదస్సులో అమోదించిన తీర్మానాలు, జిల్లాలో వివిధ ప్రాంతాలలో వివిధ గ్రామాలలో వ్యవసాయ కార్మికులను తక్షణం ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలన్నింటిపైనా, కోడీకరించిన ప్రధాన మహజరును, వివిధ గ్రామాలనుండి వ్యవసాయ కార్మికులు తమ తమ సమస్యలపై తెచ్చుకున్న అర్జీలను శ్రీయుతులు స్వర్ణ వేమయ్య జి. యల్లమందారెడ్డి, పి. రామకోటయ్య, టి. రాయుడు, యం. చిదంబరం ప్రభృతులు కలెక్టరు పి. ఎ. గారికి అందించి వివరించారు, అలాగే సమస్యలపై తగు చర్య తీసుకోవలసిని కలెక్టరు తరపున పి. ఎ. వాగ్దానం చేశారు.

రైల్వే కాటరింగ్ శాఖకు లాభం

న్యూఢిల్లీ, జులై 13

1970-71 సంవత్సరంలో రైల్వేల కాటరింగ్ శాఖకు రు. 26.12 లక్షల లాభం వచ్చినట్లు నేడు లోక్‌సభలో రైల్వేలమంత్రి శ్రీ కె. హనుమంతయ్య తెలియచేశారు

రైల్వే కాటరింగ్ శాఖ సంపాదనే చేసే ఆహార పదార్థాలు బాగులేవని అనేక ఫిర్యాదులు వచ్చినట్లు శ్రీ జెండా సింగ్ ప్రశ్నకు హనుమంతయ్య సమాధానం చెప్పారు.

ఆహార పదార్థాలను మెరుగుపరచేటట్లు రైల్వే పాలకవర్గం చూస్తుందని ఆయన తెలిపారు.

క్రమబద్ధంగా వివిధ అంశాలను పరిశీలించే నిమిత్తం కంట్రోలింగ్ అధికారులను ఏకేంద్రీకరించినట్లు కూడా ఆయన తెలిపారు

దైనందిన రైల్వే స్టేషనులో కొత్తగా ఎలహారశాలను తెరవడలుచుకుంటే, దానికి రైల్వే స్థాయిలో కాని, వెండర్లు కాని నిర్వహించే సహకార సంస్థలుగా కాని, యేదైనా సాంఘిక సంస్థకుగాని కేటాయించబడుతుందనీ, అయితే రుణ న్యాయ సమ్మతంగా వుండాలనీ, మంచి ఆహారం, సంతృప్తికరంగా సర్వీసు చేయడం వగైరా షరతులపై అలా కేటాయించడం జరుగుతుందని అన్నారు.

అయితే డిపార్టుమెంటు ద్వారా భోజన ఫలహారాల శాలలను నిర్వహించే పద్ధతిని రద్దు చేయడం తమ ఉద్దేశం కానని మంత్రి అన్నారు.

బస్సు రూట్లపై పరిమితి విధింపు

మద్రాసు, జులై 13

ప్రైవేట్ రవాణా ఆపరేటరుకు 10 బస్సు రూట్ల పర్మిట్ల పరిమితి విధిస్తూ తమిళనాడు శాసనసభ మోటారు వాహనాల బిల్లును నేడు ఆమోదించింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు యీ చట్టం వర్తించదు, ఈ చట్టం వలన 49 రవాణా కంపెనీలకు దెబ్బతగలనుందని రవాణామంత్రి చెప్పాడు. రవాణాలో గుత్తాధిపత్యాన్ని నివారించేందుకై యీ చర్యను తీసుకొనడం జరిగిందన్నారు.

బీహార్లో ఆర్డినెన్సుల జారీ?

న్యూఢిల్లీ, జులై 14

భూగరిష్ట పరిమితి బిల్లు, ఎన్నడు అస్తులు పరిమితిలకు సంబంధించి ఆర్డినెన్సులు జారీ చేయాలని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలుస్తున్నది

రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై శ్రీ శ్రీమతి ఇందిరాగాంధీలు నేడిక్కడ చర్చలు జరిపారు.

ఎన్నడు అస్తుల పరిమితి, భూ గరిష్ట పరిమితి బిల్లుల ఆమోదంపై తలెత్తిన రాజకీయ సంక్షోభం గూర్చి వీరు చర్చలు జరిపారని తెలుస్తున్నది.

సంక్షోభాన్ని నివారించేందుకు ఆర్డినెన్సులు జారీ చేయాలని చర్చల సందర్భంగా నిర్ణయించినట్లు యు.యన్.ఐ. వార్తనున్నది.

మరణకాండ

(1 వ పేజీ తరువాయి)

బోధపడింది. ఆకాశం నుండి చూస్తే పూర్తిగా నాశనమయిన గ్రామాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఒక భవనం అనుటకి కాలిపోయి కనిపించింది విమానాశ్రయం పేపే చూడు ప్రాంతంలో చాలా ఇండ్లు నాశనమయ్యాయి.

— — సెక్యూడులో 20 వేల మంది చంపివేయబడ్డారు. జెస్సూరు పట్టణం సెంటర్ పూర్తిగా నాశనమయింది. వాణిజ్యం నిలిచిపోయింది. 50 శాతం పైగా షాపులు పేలుడుకు గురయ్యాయి.

జెస్సూరు ప్రాంతం ఏ విధంగా చూసినా సురక్షితమైనదిగాదు ప్రభుత్వ అధికారులు యీ ఎంతమాత్రం గ్రామాలలో ప్రవేశించలేరు. విముక్తి యోధుల చేతిలో చనిపోయే ప్రమాదం వున్నది కాబట్టి! నేను అక్కడకు పోయిన వారంలోనే అనేక సంఘటనలు జరిగాయి. అరికాట్లు రాత్రి వెయిదిన గ్రామాలను పూర్తిగా నైన్యం కాల్చివేసింది. ప్రజలను సైన్యం బితాహంను చేసింది ప్రత్యేకంగా హిందువులను, అవామీలీగ్ సభ్యులను యుంగ్లా:- రాత్రి కార్మికులు నివసించే యీ పట్టణం పాకిస్తాన్ సేనల కాల్పుల వలన పూర్తిగా నేలమటమైంది అక్కడి జనాభా 22 వేలనుండి పెయ్యికి తగ్గిపోయింది నష్టం చాలా తీవ్రంగా వున్నది మార్కెట్, పెరిపోస్ ఎక్సైజ్, విద్యుత్ సరఫరా లైన్లు తదితర మైనవన్నీ పూర్తిగా నాశనమయ్యాయి

ఫూల్‌తిల ఈ పట్టణంలో సగమంది ప్రజలు ఇప్పుడు భూములు వదిలి పెట్టి వెళ్ళిపోయారు ఎటిచే నాశనమయింది. పశుజాతి అభివృద్ధి శాఖవారి ఎంపిపేయబడ్డాడు మొత్తం పరిపాలన వ్యవస్థ అల్లకల్లోలంగావున్నది ప్రజలు ఖిలావహులయి వున్నారు సమీప భవిష్యత్తులో ప్రశాంతమైనా ఈ ప్రజలను ఎటిష్టంగా పరిపాలించలేదా, అన్న అనుమానం వచ్చింది కాలూరా స్థాయిలో సైన్యం జరిపిన భయోత్పాతక చర్యలు తీవ్రంగా వున్నాయి ఈ స్థాయిలోనే వ్యవసాయాభివృద్ధి జరిగే అవకాశం వుంటుంది. కాని ప్రస్తుత పరిస్థితి వలన యిది కనీసం సంవత్సరాలు వెనక్కి నెట్టి వేయబడింది.

ఖుల్నా :- ఖుల్నా నగరం చాలా భాగం నాశనమయింది. న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ, జూట్ మిల్లును వెళ్ళే రోడ్డు కమ్యునికేషన్ నష్టం జరిగింది అల్లర్లు. ఇండ్లు నాశనంవలన, ఆస్తి, ప్రాణాలకు రక్షణ వుంటుందనే హామీలేదు. ఖుల్నా జనాభా లక్షనుండి ఒకటిన్నర లక్షలకు తగ్గిపోయింది.

పోలీసులకొరతచాలాతీవ్రంగావున్నది. అయితే పరిస్థితి మెరుగు పడుతున్నది. కొంతమంది సీనియర్ పోలీసుఆఫీసర్లను ఎక్కిపు పాకిస్తాన్‌నుండి రికాల్ చేసున్నారు. జెస్సూర్, కుష్టియాలకు వెళ్ళే రోడ్డు మార్గం ప్రయాణం సురక్షితమయినదికాదు. ప్రత్యేకంగా రాత్రులో

పారశాలలు తెరిచినప్పటికీ హాజరు చాలా తక్కువగా వున్నది. పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్, అదే విధంగా కాలేజీలు యింకా ప్రారంభం కాలేదు

ఖుల్నాలో కమ్యూనికేషన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. టెలిఫోన్లు పనిచేస్తున్నటికి, ఉత్తరాల బట్వాడా మెరుగవుతున్నది నైన్యం అనేక వాహనాలను, ప్రభుత్వ వాహనాలను, లాంచీలను సంపాదించింది, రైతులు సర్వీసులు 60 శాతం రద్దు అయ్యాయి రోడ్డు పైన కొన్ని బస్సులే వున్నాయి విడిగాగల కొంత వున్నది. కిరోసిన్ కొంత, బొగ్గుతైలాలు, డీజిల్ ఆయిల్ కొంత.

ప్లాటినం జూటిలీ జూట్‌మిల్లు చుట్టు ప్రక్కల ప్రాంతం బాగా నష్టపడింది. ఇండ్లు, భవనాలు నాశనం. వాటి శిథిలాలు 1944 పుదనలను గుర్తుకు తెస్తాయి. చాలామంది కార్మికుల ఇండ్లు నాశనమయ్యాయి. ప్రస్తుతం ఆప్రాంతం నిర్మానుష్యంగా వున్నది. మిల్లులో సిబ్బందిలో కార్మికులలో 7 శాతం కన్న తక్కువ కార్మికులే పనులోకి తిరిగి వచ్చారు.

ఖుల్నా రేల్వే స్టేషన్ 1971 మధ్య భాగంలోకి ప్రారంభింపబడనున్నది. అయితే ప్రస్తుతం దీని ప్రారంభించడంలో అరు నెలల జాప్యం ఎర్పడింది.

శ్రీ గౌడ్ డిమాండ్

(1 వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు: "ఆయన (జి. సంజీవరెడ్డి) బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. అది చాలా ఆదాయన్నంగా వున్నది దాన్ని సెలెక్ట్ కమిటీకి నివేదించారు అయితే ఆయన కొన్ని కొత్త అధికార సవరణలను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం వున్నరూపంలోనే బిల్లు, శాసనరూపం దరిస్తే అది పాశవిక ట్రేడ్ యూనియన్ వ్యతిరేకమవుతాందు".

బిల్లులో ట్రేడ్ యూనియన్ల నిర్బంధ గుర్తింపు అవకాశాన్ని కలిగించారు. అయితే దీనికి ప్రతిపలంగా సమ్మెను పరిమితం కాని చట్టబద్ధంగా అంక్షలను విధించుకోవటానికి అంగీకరించారని డాక్టర్ గౌడ్ పేర్కొన్నారు.

కొత్త అంక్షలను విధించడంద్వారా సమ్మెలను అసాధ్యం చేయాలని బిల్లులో ఉద్దేశించారని ఆ బిల్లులో అస్పష్టమైన క్లాజులున్నాయని. యూనియన్ ప్రాతినిధ్య స్వభావాన్ని రహస్య బ్యాలెట్ ద్వారా కాక వెరిఫికేషన్ ద్వారా నిర్ణయించడం జరుగుతుంది.

గుర్తించిన యూనియన్‌ను మొత్తం ప్రాతినిధ్యం వహించే యూనియన్‌గా చేయటం, మైనారిటీ యూనియన్లపై నిషేధాలు విధించడం అవి ఎన్నికచేయబడాలన్న అసాధ్యం చేయడమే బిల్లు ఉద్దేశం

ఎలుకలు తన పెష్యాలు "అక్రమ కార్మిక విధానాలు" దానిని ఉల్లంఘించి నట్లయితే గుర్తింపు రద్దు వరకు దారి తీస్తుంది

తనకు యిష్టంలేని లేక వర్గ సంకర సిద్ధాంతాన్ని ఆమోదించని యూనియన్‌ను అణచివేసేందుకు ఒక చిన్నసంఘాన్నుపూడ యజమాని ఉపయోగించుకునే అవకాశం వున్నదని డాక్టర్ గౌడ్ తెలిపారు

చివరిదయ్యగా కార్మికులు సాధారణంగా సమ్మెలకు దిగుతారు. వత్తిడి చేసేందుకు చిన్నపాటి స్వరూపం గల దర్యలను కూడ ప్రస్తుతం అక్రమ కార్మిక విధానాల క్రిందకు తెచ్చారు. గుర్తింపు యూనియన్లకు గట్టి రక్షణలు కల్పించి, గుర్తింపులేని యూనియన్లను నెట్టివేయాలని దీని ముఖ్యోద్దేశం.

సమిష్టి బేరసారాలు, న్యాయాలకొరకు సమిశీల విధానాలు అనుసరించే గుర్తింపు పొందిన యూనియన్‌లను తుడిచివేసేందుకు బిల్లులోని ప్రొవిజన్లను యజమానులు ఉపయోగించుకొనే అవకాశం వున్నది.

బిల్లులోని ఇటువంటి దుష్టలక్షణాలను శ్రీ ఖాడిల్కార్ దృష్టికి డాక్టర్ గౌడ్ తెచ్చి, రాష్ట్ర కార్మికమంత్రిని బిల్లు ప్రస్తుత శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టకుండా నిరోధించేందుకు ప్రయత్నం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు

కావేరీ జలాల వివాదం మైసూరు గవర్నర్ సూచన

బెంగుళూరు, జులై 14

కావేరీ నదీజలాల వివాదాన్ని, ఈ వివాదంతో సంబంధం గల రాష్ట్రాల సాంకేతిక నిపుణులను, కేంద్ర జల విద్యుత్ కమిషనర్‌ను వివేచించాలని మైసూరు గవర్నర్ శ్రీ ధర్మవీర నేడు సూచించారు

సాంకేతికపరమైన సంస్థగా కాని, యేదైనా సాంఘిక సంస్థకుగాని కేటాయించబడుతుందనీ, అయితే రుణ న్యాయ సమ్మతంగా వుండాలనీ, మంచి ఆహారం, సంతృప్తికరంగా సర్వీసు చేయడం వగైరా షరతులపై అలా కేటాయించడం జరుగుతుందని అన్నారు.

ఇది సాంకేతిక సమస్య అని, సాంకేతిక నిపుణులే దీనిని పరిష్కరించాలని తాను అభిప్రాయపడుతున్నానని చెప్పారు

వరదలవల్ల ఏటా రు. 17.6 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, జులై 13

వరదలు, ముసుగు కాల్వల ముంపువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఏటా రు. 17.6 కోట్ల నష్టం సంభవిస్తున్నది

ప్రతి సంవత్సరం 280,000 హెక్టార్లలో పంట పాడయిపోతున్నది. ఇందులో 180,000 హెక్టార్లు పంటను వచ్చిన పోలాలు పాడైపోతున్నాయి. వీటివలన నష్టం రు. 12.87 కోట్లని అంచనా.

ఇరిగేషన్‌శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ వైద్యనాథ్ కురేశ్ వ్రాతపూర్వక సమాధానమిస్తూ వరదలవలన ప్రతిసంవత్సరం సగటున 131 లైన్లు దెబ్బతింటున్నాయని తెలిపారు.

కోస్తాజిల్లాలలో కృష్ణా-గోదావరిడెల్టా నేడు పథకాన్ని చేపట్టడంవలన 1969-70 సంవత్సరం ప్రణాళికలో వ్యయం క్రింద రు. 3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందన్నారు. 1969 తుపానుల వలన తీవ్రంగా దెబ్బతిన్నాయి

విద్యా వ్యవస్థను మార్చటానికి దీర్ఘకాలిక పథకం

శ్రీ రేవెల్లడి

న్యూఢిల్లీ, జులై 14

దేశంలోని విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీకరించే నిమిత్తం పన్నెండు సంవత్సరం దీర్ఘకాలిక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే నేడు లోక్‌సభలో తెలియచేశారు

కార్యక్రమం విధానాలను విద్యాశాఖ అధికారులు రూపొందిస్తున్నారని తెలియజేశారు ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక పథకాన్ని రూపొందించడం ఈ కార్యక్రమంలో ఒక భాగమని చెప్పారు. ప్రాథమిక విద్యను ఉచితంగా, నిర్బంధం చేయాలని, నెలకొలిపే విద్యను పెద్ద ఎత్తున వృత్తిప్రాధాన్యతనివ్వాలన్నరాష్ట్రాల అధికార సూత్రాలను నెరవేర్చేందుకు వీలుగా ఈ పథకాలను రూపొందించడం జరగగలదని చెప్పారు.

విద్యాశాఖ అనుబంధ ఎడ్డులపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెప్తూ పై విధంగా తెలియజేశారు. మంత్రి సమాధానం అనంతరం అనుబంధ ఎడ్డులను సభ ఆమోదించింది విద్యా వ్యవస్థ పునరవ్యవస్థీకరణకు సంబంధించిన కొన్ని పథకాలను ఈ సంవత్సరమే ప్రవేశపెట్టాలని చూస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుత సంవత్సరంలో అమలు ఎరపరచబడుతున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే నేడు లోక్‌సభలో తెలియజేశారు.

రాష్ట్ర శాసనసభ

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

జులై 19 నుంచి 22 వరకూ, గవర్నర్ ప్రసంగంపై చర్చలు

జులై 23 నుంచి 29 వరకు అధికార బిల్లులు

జులై 30 న బడ్జెట్ ప్రతిపాదన.

ఆగస్టు 2 నుంచి 7 వరకు బడ్జెట్. పై చర్చలు.

ఆగస్టు 7 న చర్చలకు ఆర్థిక మంత్రి సమాధానం.

సెప్టెంబరు 6 న అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చలు, ఓటింగ్.

శాసనమండలి

శాసనమండలిలో జులై 21 నుంచి 23 వరకు గవర్నర్ ప్రసంగంపై చర్చలు జులై 28 న బడ్జెట్ ప్రతిపాదన, ఆగస్టు 2 నుంచి 6 వరకు బడ్జెట్‌పై చర్చలు. ఆగస్టు 7 న బడ్జెట్ చర్చలకు ఆర్థిక మంత్రి సమాధానం.

సెప్టెంబరు 6 న అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చలు.

ఢిల్లీలో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

విద్యార్థి యువజన సమాఖ్యల ఆధ్వర్యాన

హైదరాబాద్, జులై 13

అమెరికా పాకిస్తాన్‌కు యిస్తున్న ఆయుధ సహాయానికి నిరసనగా అఖిలభారత విద్యార్థి యువజన సమాఖ్య పిలుపుమేరకు న్యూఢిల్లీలో నేడు బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగాయి.

ఈ సందర్భంగా ముగ్గురు మహిళలతో సహా 69 మంది యువజన సమాఖ్య కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

న్యూఢిల్లీలో అమెరికా రాయబారి కార్యాలయం ముందు యువజన సమాఖ్య కార్యకర్తలు పెక్కుమంది పాకిస్తు ఆయుధాలు సరఫరా చేయటాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరిపారు

పెద్ద ఊరేగింపుగా కార్యాలయంముందుకు వెళ్ళి "సామూహిక హత్యలకు పాల్పడుతున్న యాహ్యాఖాన్‌కు ఆయుధాలు యిస్తున్న నిక్సన్ డౌన్‌డౌన్" "బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించాలి" అని నినాదాలు యిచ్చారు.

రాయబార కార్యాలయం ముందు పోలీసుల పహరా ఏర్పాటు చేయబడింది కార్యాలయం ఆవరణలోకి వెళ్ళేందుకు ప్రదర్శకులు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుగా నిల్చి ప్రదర్శకులలో పెక్కుమందిని అరెస్టు చేశారు. అరెస్టుకాబడినవారిలో ముగ్గురు మహిళలు కూడా వున్నారు.

ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ బాండ్ ప్రదర్శకులకు నాయకత్వం వహించారు.

ప్రదర్శనలో వందమంది యువ కార్మికులు, స్త్రీలు, విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు కాపలా కట్టుదిట్టంగా ఏర్పాటుచేసినప్పటికీ ప్రదర్శకులలో ఒకరు పోలీసులను తప్పించుకొని వెళ్ళి రాయబార కార్యాలయం ఆవరణలోకి ఒక మెమొరాండాన్ని విసిరి వేశారు.

బంగ్లాదేశ్ ప్రజలకు మద్దతుగా, అమెరికా సామ్రాజ్యవాదానికివ్యతిరేకంగా స్వాతంత్ర్య కాముకులైన ప్రపంచప్రజలు ఏకత్రాటిపై నిలబడేకాలం ఎంతో దూరాన లేదని మెమొరాండంలో ప్రదర్శకులు తమ దృఢ విశ్వాసాన్ని వెల్లడించారు.

ప్రపంచంలో భావాలుగల లక్షలాది అమెరికా ప్రజలు బంగ్లాదేశ్ ప్రజల న్యాయ సమ్మతమైన పోరాటాన్ని బలపరుస్తున్నారన్న విషయాన్ని అమెరికా గుర్తించుకోవాలని మెమొరాండం కోరింది.

గుంటూరులో

గుంటూరు, జులై 14

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయాని నిరసిస్తూ నిన్న గుంటూరుపట్టణ యువజన సమాఖ్య ఆధ్వర్యాన 200 మందితో ఆకర్షణీయమైన ప్రదర్శన జరిగింది

బ్రాడీపేటలో యువజనసంఘకార్యాలయం నుండి సా

లంచాలు కాజేసిన ఇంజనీర్లను శిక్షించాలి

నెల్లూరుజిల్లా రైతుసంఘ నాయకుని డిమాండ్

నెల్లూరు, జూలై 14

లక్షల రూపాయలు రైతుల నుండి కాజేసిన పిడబ్ల్యుడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంటు ఇంజనీరులను శిక్షించాలని నెల్లూరు జిల్లా రైతుసంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ జి. రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు

నెల్లూరుజిల్లాలో నార్త్‌సర్కిల్ పిడబ్ల్యుడి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జునియర్ అసిస్టెంట్ ఇంజనీరు లక్షల రూపాయలు లంచాలుగ్రహించి వమూలు చేశారు. కడపగిరి రిజర్వాయరు నీటిని కోవూరు తాలూకాలోని అనేక గ్రామాలకు అక్రమ పద్ధతుల ద్వారా వినియోగం చేస్తున్నారు. చాలా గ్రామాలలో గ్రామ పెత్తందార్లు ఎకరం ఒకింటికి రు. 10 వంతున వేల రూపాయలు వసూలుచేసి ఇంజనీర్లకు సమర్పించి మే, జూన్ మాసాలలో నీరు తీసుకుపోయారు.

ఈ అధికార్లు రిజర్వాయరు నీటిని అమ్ముకుంటూ లక్షల రూపాయలు కాజేస్తున్నారు ఇది ప్రజలందరికి తెలిసిన బహిరంగరహస్యం.

పిల్లకాలువలు, వగైరా ఇతర జలాశయాలలేని అనేక గ్రామాల్లో గత రెండు మూడేళ్లలో పైన్లు నాశనమయి పోతున్నవి.

ఈ సారుకు రిజర్వాయరు నీరు తప్ప వేరే ఆధారం లేదు. జిల్లాకలెక్టర్ యీ విషయంలో విచారణ జరిపి లంచగొండుల లైన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉగ్రవాదుల కుట్ర కేసు విచారణ

ముగ్గురు ముద్దాయిల జామీను మంజూరుపై వాదోపవాదాలు

హైదరాబాద్, జూలై 12

ఉగ్రవాదుల కుట్రకేసు విచారణ జరుగుతున్న స్పెషల్ ఆడిషనర్ ఇద్దరి కోర్టులో ముగ్గురు ముద్దాయిలు జామీను మంజూరు చేయాలని పెట్టుకొన్న అర్జీల విషయమై నేడు ముద్దాయిలకు ప్రతిపక్ష న్యాయవాదికి మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి.

జామీనుపై అర్జీ పెట్టుకున్న ముద్దాయిలు శ్రీయుతులు ఏనుగు గోవిందప్రతాపరెడ్డి, అన్నె వెంకటేశ్వరరావు. ఎం.ఎ కృష్ణయ్య లాలాకాలంగా జైలులో వున్నారని, వారిమీద చెప్పాల్సిన సాక్షుల విచారణ పూర్తయిందని జామీను మంజూరు చేయవలసిందని ముద్దాయిల న్యాయవాది శ్రీ పత్తిరావు వెంకటేశ్వర్లు కోర్టులో విజ్ఞప్తి చేశారు.

దానిపై ప్రభుత్వన్యాయవాది శ్రీ భీమేశ్వర రెడ్డి కోర్టులో విచారణ జరుగుతున్నకాలంలో జామీను మంజూరుచేయడం సమంజసమైన తర్క కారణ ముద్దాయిలను జామీను మంజూరుచేయకుండా వుండటానికి అనేక కారణాలున్నాయని వాదించారు. శ్రీ నాగిరెడ్డి వాదిస్తూ దాదాపు కాలంపాటు విచారణ జరిగే కేసులలో ముద్దాయిలకు జామీను మంజూరు చేసిన సందర్భాలను వందలాదిగా జాబు కోర్టు వారికి చూపించగలనన్నారు.

జడ్జి శ్రీ కె. వెంకటరమణ జామీను దరఖాస్తులపై తమ తీర్పు ఈనెల 11 కు వాయిదా వేశారు.

అంతకుముందు తూర్పు గోదావరిజిల్లా పూ అక్రమణగురించి ప్రాసిక్యూషన్ సాక్షులు నుండవల్లి నిర్వాహకులు. ఎం. భూషణం, శివయ్య వాక్రుపు. చిన్న వీరప్రాతుపు, రామమోహన్ పాత్రుపు సాక్ష్యం చెప్పారు.

ముద్దాయిల న్యాయవాది పి. వెంకటేశ్వర్లు, టి, నాగిరెడ్డి. దేవులపల్లి వెంకటేశ్వరరావు క్రాసు ఎగ్జామినేషన్ చేశారు.

వెంకుపాలెం బస్సుస్టాండులో ప్రయాణికుల అవస్థ

వెంకుపాలెం, జూలై 13

ఒంగోలుజిల్లా కందుకూరు తాలూకాలో కందుకూరు - కనిగిరి రోడ్డులోవున్న వెంకుపాలెం బస్సు స్టాండులో ప్రయాణీకులు అనేక అవస్థలకు గురికావలసి వస్తున్నది

చుట్టుప్రక్కల 7, 8 మైళ్లలోవున్నగ్రామాల ప్రజలందరూ కందుకూరు, కనిగిరి పోయేందుకు ఈ బస్‌స్టాండు రాపంచమవుతుంది. అందువల్ల ప్రతిరోజు ప్రయాణీకులు ఈ బస్ స్టాండ్‌లో గుంపులుగా పడిపుంటారు.

అది కుగ్రామ మైనందున బోజనం గానీ, కనీసం కాఫీ గానీ దొరకవు. ఉదయం 9.30 గంటలకోసు 4 బస్సులు వెళ్తుంటాయి. తర్వాత 11 గంటలకు, 12 గంటలకు రెండు బస్సులు వెళ్తాయి. సాయంత్రం 3 గంటల నుండి 5.30 గంటలకోసు మరిన్ని బస్సులు వెళ్తుంటాయి. దాంతో 9.30 తర్వాత, 5.30 తర్వాత వచ్చిన ప్రయాణీకులు భోజనాలకే వీలాయిస్తుంది వదలని వస్తుంది.

కనుక కందుకూరు వచ్చే ఆర్. టి. సి. బస్సులు కనిగిరి వరకు పొడిగించి బస్సులు వెళ్ళేకాలం ప్రయాణీకులకు యిబ్బంది లేకుండా మార్పు చేయాల్సిందిగా ప్రయాణీకులు కోరుతున్నారు.

శాంతి సంఘం టూరిస్టు గ్రూపు

హైదరాబాద్, జూలై 13

ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘం ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు శ్రీనివాసలాహోతి, రావి సుబ్బారావు క్రింది పత్రికా ప్రకటన చేశారు.

అఖిలభారత శాంతి సమితి నిర్వహిస్తున్న టూరిస్టు గ్రూపు వన్నాహాలు పూర్తి కావచ్చాయి. శాంతి సంఘం జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, రష్యా, శాంతి సంఘాలతో సంప్రదించింది

ఈ సర్యటనలో ప్రాగ్, డ్రెస్డన్, బెర్లిన్ పోట్సడమ్, వార్సా, మాస్కో, లెనిన్‌గ్రాడ్ ప్రాంతాలు చేర్చబడ్డాయి.

ఈ గ్రూపులో చేరదలచే వ్యక్తులు వెంటనే శ్రీ శ్రీనివాసలాహోతి, దారూ సీహా, హైదరాబాద్, ఫోన్ 63208 ను సంప్రదించవచ్చు.

అలా చేరదలచిన వారు ఈ సర్యటనకు దరఖాస్తు పెట్టేముందు రు. 101 లు విరాళం యిచ్చి ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘంలో సభ్యత్వం స్వీకరించాలి. సర్యటనకుగాను రు. 5,500 అవుతుంది. సర్యటన కాలం రెండు వారాలుంటుంది.

చిట్టినగర్ పోస్టాఫీసు మార్పు

విజయవాడ జూలై 13

విజయవాడలోని చిట్టినగర్ పోస్టాఫీసును బట్వాడా తోనరి నంబరు విజయవాడ-93 మార్చాలని ఈనెల 14 నుండి దీన్ని అమలు ఎర్పాలని నిర్ణయించారు.

విజయవాడ-1 నుండి ప్రస్తుతం జరిగే క్రింది ప్రాంతాల బట్వాడా విజయవాడ 9 నుండి జరుగుతుంది

ఆ ప్రాంతాలలో అరిసెట్, తన్నీరుపేట చిట్టినగర్, పాత ప్రాతెట్టు, భగత్సింగ్ పీపు, లంగాడిపేట, ప్రసేర్ పేట, నైనవరంగేటు వున్నాయి.

వావిలపల్లిసాంబయ్య మృతికి సంతాపం

జాడేపల్లిగూడెం, జూలై 13

జాడేపల్లిగూడెం ప్రాంతం రిక్షావర్కర్స్ యూనియన్ కమిటీ ఈ నెల 3 న శ్రీ కేశరాజు అప్పారావు అధ్యక్షతన సమావేశమై యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ వావిలపల్లి సాంబయ్య మృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించింది.

ఆయన కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

శ్రీ సాంబయ్య చేసిన కృషిని గురించి యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. గోపాలరావు, కేశరాజు అప్పారావు ఉపన్యసించారు.

జూలై నెలాఖరులోగా యూనియన్ వార్షికోత్సవం జరపాలని నిర్ణయించారు.

కూలి రేట్లు, బంజరు భూముల పోరాటంపై విస్తృత ప్రచారం

కోవూరు తాలూకాలో

నెల్లూరు, జూలై 13

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలో కూలి రేట్లు, బంజరు భూములు తదితర సమస్యలపై విస్తృత ప్రచారం చేపేందుకు వివిధ గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలకార్యక్రమం తీసుకుంటున్నారు.

కోవూరు తాలూకా పెద్దవత్తేరు గ్రామములో వ్యవసాయ కార్మిక ముఖ్యకార్యకర్తల సమావేశం ఇటీవల శ్రీ బత్తుల యానయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 50మంది కార్యకర్తలు హాజరయ్యారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ కల్లూరు చంద్రమౌళి కూలిరేట్లు, బంజరు భూముల పోరాటం గురించి ఉపన్యసించారు. ఈ సమస్యలపై కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన కలెక్టరు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన కలెక్టరు వద్దకు రాయబారం వెళ్ళాలని, ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెద్దవత్తేరు నుండి 20 మంది రాయబారం వెళ్ళాలని నిర్ణయించారు.

పొదలకూరు మిగతా గ్రామసమావేశంలో 30మంది రాయబారంవెళ్ళాలని నిర్ణయించారు. దానికి కార్యకర్తలు పంపిణీతను ప్రకటించారు.

ఇంకా దగదర్తి, తడికలూరు, వలుపూరు మర్రిపూడిలపాలెం. తదితర గ్రామాలలో ప్రచారం జరుగుతున్నట్లు రాయబారంలోపాల్గొనేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నట్లు శ్రీ కల్లూరు చంద్రమౌళి తెలియజేస్తున్నారు.

హరిజనుల భూమి కాజేయడానికి

భూస్వాముల కుట్ర

శివ్వాగ్రామంలో

పార్వతీపురం, జూలై 13

పార్వతీపురం తాలూకా శివ్వాగ్రామంలో 14 కుటుంబాల హరిజనులు 1945 నుండి సాగుచేసుకుంటున్న బంజరు భూమి వారికి దక్కకుండా చేసేందుకై స్థానిక భూస్వాములు అనేక సన్నాగాలు పన్ని వారిని నానాయాతన పెడుతున్నారు.

ఈ భూమిని స్థానిక భూస్వాములు జయపూరికు మార్ ఎస్టేట్ (శ్రీనేంద్ర ప్రతాప్ విలంగ్‌డేవ్) ద్వారా 1953 లో కేవలం రు. 600 లు క్రయం పొందారు. అనాటికి ఎకరా రు. 3 వేలు జరిగుతుంది. నాగవళి కుడి కాల్వ టీటీ పారుదల వలన ఆ భూమి ధర పెరగడంతో భూస్వాముల సన్నాగాలు ప్రారంభమయ్యాయి.

ఆ భూస్వాములు హరిజనులపై పార్వతీపురం మున్సబ్‌కోర్టులో వేసిన దావాలో 1945 నుండి హరిజనులు సాగుచేస్తున్న భూమికి 1943 లో క్రయం దస్తావేజు సమర్పించి 1950 లో కోర్టు తీర్పిచ్చింది

అతనాదాసు క్రిమినల్ కేసు చేయాలనే దురుద్దేశంతో భూస్వాములు కోర్టును తప్పించారు.

సర్వే సెటిల్‌మెంటువారు యీ భూమిని బంజరుగా చూపించి పట్టాలకై రెవిన్యూశాఖ వారికి సిఫారసు కూడా చేశారు.

రెవిన్యూ శాఖ పై 14 కుటుంబాలకు బంజరు పట్టాలిచ్చారు. రెవిన్యూ శాఖవారు పోలీసు బందోబస్తుతోవచ్చి భూమిని హరిజనులకు వప్పగించారు.

ప్రభుత్వం యిచ్చిన పట్టాలు ప్రకారం ఒప్పగింత చెల్లనేరదని భూస్వాములు ఇంజక్షన్ దావా వేశారు. మూడు వందలు కోర్టులో డిపాజిట్టయి వున్నాయి. సమస్యతో సంబంధం లేకుండా లీజు పాకముని కోర్టు ఆదేశించింది.

బంజరు హక్కుకోసం హరిజనులు 25 సంవత్సరాలు కోర్టు లావాదేవీలతో దారపడుతున్న కారణంగా లీజు పాకలేకపోయారు.

ప్రభుత్వం పట్టాలిచ్చి 25 సంవత్సరాలు గడిచినా పేదలకు న్యాయం చేకూరకపోవటం శోచనీయం.

భారత్ ఎలక్ట్రికల్స్‌కు రు. 24 లక్షల లాభం

న్యూఢిల్లీ, జూలై 13

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌కు 1970-71 సంవత్సరంలో రు. 24 లక్షల లాభం రావచ్చునని పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌధరి నేడు లోక్‌సభలో తెలియచేశారు.

ఈ అంచనా అక్కౌంటింగ్ పైనదని, అక్కౌంట్లు యింకా తయారు కావాల్సివున్నదన్నారు. ఏమైన 1969-70లో రు. 150 లక్షలు నష్టంవస్తే అందులోలాభం రావటం గమనించ తగినదని పేర్కొన్నారు.

తిరువనంతపురం యూనిట్ బాగా పనిచేసినందు వలననే లాభం సాధ్యమయింది. ఈ యూనిట్‌లో రు. 5.56 కోట్లు లాభంసంపాదిస్తుందని అంచనా. మిగిన రెండు యూనిట్లు హైదరాబాద్, హరిద్వార్‌లకు రు. 1.06, రు. 4.23 కోట్లు నష్టం వస్తుందని అంచనా.

హైదరాబాద్ యూనిట్ గత సంవత్సరం ఉత్పత్తి తగ్గిపోయినప్పటికి ప్రస్తుత పరిస్థితులలో లక్ష్యాలను సాధించగలదన్నారు.

మారెళ్లగుంటపాలెం యువజన సంఘ సమావేశం

ఒంగోలు, జూలై 14

ఒంగోలు తాలూకా మారెళ్ళగుంటపాలెం గ్రామ యువజన సంఘ ప్రథమ మహాసభ ఈ నెల 9 వ తేదీన శ్రీ బోయపర్రు రాము ప్రధాన అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు, ఒంగోలు తాలూకా యువజన సంఘ కన్వీనర్ శ్రీ దరిశెట్టి సుబ్బారావు హాజరైనారు.

తదుపరి అధ్యక్షులుగా శ్రీ కాకి రాములు, కార్యదర్శిగా శ్రీ ఇప్పటూరి ప్రకాశరావు కోశాధికారిగా శ్రీ నల్లూరి రామస్వామి మరో 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

గ్రామంలో రీడింగ్‌రూము పెట్టాలని, నాటక సమాజాన్ని ఎర్పాటు చేయవలసని నిర్ణయించుకున్నారు. బంగ్లాదేశ్‌కు వెంటనే రిలీఫ్ ప్రభుత్వం గుర్తించి, వర్క్ విసా వారి విముక్తి బోగాలకు మన ప్రభుత్వం సహకరించాలని, అమెరికా పాకిస్తాన్‌కి చేయబడుతున్న ఆయుధ సహాయాన్ని గర్హిస్తూ తీర్మానం చేయబడినది.

బెంగాల్‌లో 7 గురి హత్య

గత 24 గంటలలో

కలకత్తా, జూలై 13

కలకత్తా నగరం, 24 పరగణాలు హౌరా జిల్లాలలో గత 24 గంటలలో 7 గురు హత్య చేయబడ్డారు.

కలకత్తాలో ముగ్గురు. హౌరాజిల్లాలో యిద్దరు, 24 పరగణాలజిల్లాలో యిద్దరు హత్య చేయబడ్డారు.

హత్య చేయబడిన వారిలో ఒక పోలీసు అధికారి. వడ్డీ వ్యాపారం చేసే ఒక ఆస్తిపాస్తి కలిగిన వ్యక్తి కూడా వున్నారు.

కేరళలో వ్యవసాయ కార్మికుల పికెటింగ్

కనీస వేతనాలను నిర్ణయించాలని డిమాండ్‌చేస్తూ

కేరళ, జూలై 13

కేరళలోని వివిధ జిల్లాల కార్యాలయాల ముందు వ్యవసాయ కార్మికులు నేడు పికెటింగ్ జరిపారు.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యానగల కర్షక కార్మికులకు యూనియన్ కార్యకర్తలు యీ పికెటింగ్‌కు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలను నిర్ణయించాలని, గృహనిర్మాణ పథకాలను అమలుపరచాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర వ్యాపితంగా కర్షక కార్మికులు యూనియన్ నేడు ప్రదర్శనలు నిర్వహించి ఆందోళన జరిపింది.

అదికారవర్గాల ప్రకారం ప్రతి జిల్లాలో కనీసం వందమందిని పోలీసులు కలెక్టర్ కార్యాలయాల ముందునుండి తొలగించారు.

ఒక్క త్రిచూర్ జిల్లాలోనే మూడు వందల మందిని తొలగించారు.

పంచాయతీ కార్యదర్శుల అరెస్టు

ఉత్తర ప్రదేశ్‌లో

లక్నో, జూలై 12

ఉత్తరప్రదేశ్ కనీస మందారి ముందు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సదర్శన సందర్భంగా 731 మందిని అరెస్టు చేసినట్లు నేడిక్కడి పోలీసులు తెలియచేశారు.

వీరిలో 39 మందిని అరోజు సాయంత్రం అరెస్టు చేశారు. అంతకుముందు నిషేధాజ్ఞలు విధించిన సందర్భంగా 700 మందిని అరెస్టు చేశారు.

వేతనాలు పెంచాలని, తమ సర్వీసును పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేస్తూ పంచాయతీ కార్యదర్శులు ఈ ఆందోళనను ప్రారంభించారు

గన్నవరం భూమితనఖా బ్యాంకు సిబ్బంది సమావేశం

గన్నవరం, జూలై 14

కృష్ణాజిల్లా గన్నవరం భూమి తనఖా బ్యాంకు సిబ్బంది సమావేశం ఈనెల 8 వ తేదీ జరిగింది. సభకు బ్యాంకు మేనేజర్ శ్రీ యం. రామానుజయ్య అధ్యక్షత వహించారు.

బ్యాంకు అధికారులు సమస్యలే నైపుణ్యాంశపరిచిన జవాబు శ్రీ వసంతరావు సమాధానాలు ప్రత్యేక వరకాలు లభించాయి

మీనంబాకం విమానాశ్రయం పేరు మార్పు

మద్రాసు, జూలై 13

మీనంబాకం విమానాశ్రయం పేరును, అన్నాదొరై విమానాశ్రయంగా మార్చవలసిందిగా తమిళనాడు ప్రభుత్వం కేంద్రానికిసూచించింది నేడు రాష్ట్ర శాసన సభలో సర్వీక్ వర్క్స్ మంత్రి శ్రీ సాదిక్‌పాషా తెలియచేశారు.

విమానాశ్రయాన్ని విస్తృత పరచేందుకు మీనంబాకం చుట్టూ 150 ఎకరాల స్థలాన్ని కేటాయించవలసినదిగా కోరింది. రాష్ట్రపతి క్యాన్ని కోరినది ఆయన చెప్పారు. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కేటాయిస్తుందని ఆయనన్నారు.

మీనంబాకాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చి, సూపర్ సానిక్ విమానాలు దిగేందుకు కూడా వసతులను ఎర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని ఆయన చెప్పారు.

పౌర విమానయాన శాఖ అధికారి ఒకరు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇటీవల కలుసుకొని రు. 4 కోట్ల వ్యయంతో దేశంలోనే మీనంబాకం విమానాశ్రయాన్ని విస్తృత పరచాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారని మంత్రి తెలియచేశారు.

'వస్త్రాంజలి' ప్రారంభోత్సవం

—ముఖ్యమంత్రిచే

పిఠాపురం, జూలై 13

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలోకొత్తవల్లి చేనేత సహకార స్పిన్నింగ్ ఫ్యాక్టరీ 'వస్త్రాంజలి'కి యిటీవల ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వారంలోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు అధ్యక్షత వహించారు. చేనేత సొసైటీ వారు ముఖ్యమంత్రి కొక వినతిపత్రం సమర్పించారు.

మెమొరాండంలో అంశాలు

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత అభివృద్ధి పథకాలు ఆశించగుతున్న ఫలితాలు చాలా అసంతృప్తిగా వున్నాయని, సూటికి 70 సహకార సొసైటీలు పని చేయటం లేదని, స్టిబ్ సొసైటీలు, గ్రామ సొసైటీలకు మధ్య సంబంధాలు అధర్మవంతంగా లేవని ఆ పత్రంలో పేర్కొన్నారు.

సహకార సూలు మిల్లులు నష్టాల పాలయ్యాయి. రిబేటు పథకం ఎదుర్కొనేమీ ఎత్తివేసింది. చేనేత హౌసింగ్ కాలనీల పథకం ఫలితాలు హాస్యాస్పదంగా వున్నాయి కనుక మన రాష్ట్రానికొక నిపుణుల విచారణకమిటి నియమించాలని, అందులోనుండి వల్లూరును నాంశేతక నిపుణులను చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

సూలు దారులు, నేత మజూరులు యింతవరకు ఆదాయక స్కీమ్స్ మార్కెటింగు విడిచిపెడబడ్డాయి. "చేనేత ఇచ్చి కొనుగోలు గ్యారంటీ" స్కీములు అమలుజరిగితే సూలుదారుల వల్ల, నేతపనివారిలవల్ల ప్రభుత్వం దాదాపుగా ప్రయోజనం తీసుకోవలసి వస్తుంది. అని వక్కొంగా సామాజిక సత్ఫలితాలను దాని తీయగలదని మరా ఆ పత్రంలో వివరించారు.

తమ సొసైటీ సభ్యులు యార్న సమస్యను త్వరలో కొంతమేరకైనా పరిష్కరించాల్సిందిగా కలెక్టరును అడిగించాలని కోరారు. మరి కొన్ని అంశాలు పేర్కొనబడిన ఆ వినతిపత్రంపై ముఖ్యమంత్రి సమానానమిస్తూ ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుందని ఇర్మ వసతిగురించికూడా కలెక్టరుతో దారిస్తారని నిపుణుల కమిటీ వేయడం కూడా పరిశీలిస్తారని అన్నారు ఈసభకు జిల్లా పరిషత్ ఛైర్మన్ కో.ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు, జిల్లా కలెక్టరు కూడా హాజరయ్యారు.

నిడదవోలు జూనియర్ కాలేజి కమిటి విజ్ఞప్తి

నిడదవోలు జూనియర్ కాలేజిని ఈవిద్యా సంవత్సరం నుండి కాలేజిగా మార్చాల్సిందిగా డా॥ బి. వి. ఎస్. ఎస్. రాజు నాయకత్వాన కాలేజి కమిటీకి చెందిన ఒక ప్రతినిధివర్గం, ఈ నెల 7 న యిక్కడకు వచ్చిన ముఖ్యమంత్రిని కలుసుకొని వినతిపత్రం సమర్పించింది

దానిపై ముఖ్యమంత్రి సమానానమిస్తూ, మీనంబాకం చుట్టూ 150 ఎకరాల స్థలాన్ని కేటాయించవలసినదిగా కోరింది. రాష్ట్రపతి క్యాన్ని కోరుతానని ఆయన చెప్పారు. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కేటాయిస్తుందని ఆయనన్నారు.

మీనంబాకాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చి, సూపర్ సానిక్ విమానాలు దిగేందుకు కూడా వసతులను ఎర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని ఆయన చెప్పారు.

పౌర విమానయాన శాఖ అధికారి ఒకరు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇటీవల కలుసుకొని రు. 4 కోట్ల వ్యయంతో దేశంలోనే మీనంబాకం విమానాశ్రయాన్ని విస్తృత పరచాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారని మంత్రి తెలియచేశారు.

తిరువూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు

అక్రమ చర్య

తిరువూరు, జూలై 14

కల్లూరుకు చెందిన ఎ. డి. ఎం. నెం. 2212 చిన్నకారు గత నెల 13 న తిరువూరు వద్ద యాక్సిడెంటు జరిగింది. కిలారు నరసింహారావు (కారు ఓనర్) డ్రైవ్ చేస్తున్నట్లుగా వ్యతిరేకతను జరిగింది. పోలీసు రిపోర్టు కూడా యివ్వబడింది

అయితే యీ సన్నివేశాన్ని తారుమారు చేసి బండగాడు రాముడు అనే (తిరువూరు వాస్తవ్యుడు) డ్రైవర్ని విరిచింది తిరువూరు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు. రాముడే కారు తోలుతున్నట్లుగా అంతకుముందు వ్రాయడిన వ్యతిరేకతను వేలు నొక్కి వేయించుకున్నారు.

ఈ కుట్రలో కారు ఓనరుతో సహా తిరువూరు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు తనపై అన్యాయంగా మోపిన నేరాన్ని విచారించి తగు తర్య తీసుకోవలసినదిగా వున్నతాధికారులను డ్రైవరు రాముడు కోరుతున్నాడు (వి. వి)

తొలగించినకార్మికుల తీసుకోవాలని ఉత్తర్వు

విజయనగరం మున్సిపాలిటీలో

విజయనగరం, జూలై 14

తొలగించిన మలేరియా కార్మికులను 25 మందిని తిరిగి పనిలోనికి తీసుకోవాలని విజయనగరం మున్సిపల్ అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖాధికారి ఉత్తర్వు పంపారు. 1972 వరకు రావలసిన గ్రాంట్లు వస్తున్నట్లు పేర్కొన్నారు.

ఛాలివార్లు

విజయనగరం, జూలై 14

విజయనగరం మున్సిపాలిటీలో సుమారు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న పనివారిని ప్రతి సంవత్సరం ప్రభుత్వంనుండి గ్రాంట్లు రాలేదని తొలగించడం జరిగాయి.

అదేవిధంగా ఈ నెల 1వ తేదీనుంచి 5 మంది మలేరియా కార్మికులను తొలగిస్తూ నోటీసులు ఇచ్చారు.

ప్రభుత్వంనుండి గ్రాంట్లు రాబట్టకోవలసిన కౌన్సిల్ అది చేయకపోగా కార్మికులను 25 మందిని పనులనుండి తొలగించారు.

నిడదవోలు మున్సిపల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం

నిడదవోలు, జూలై 14

నిడదవోలు మున్సిపల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం ఈనెల 11 వ తేదీన జరిగింది. శ్రీ టి. వి. రత్నంఅధ్యక్షత వహించారు. తెలంగాణలో జరిగినరాష్ట్రీయసమావేశం నిర్ణయాలను శ్రీ సూర్యారావు వివరించారు. సమ్మె కాలానికి జీతాలుయివ్వాలని కోరుట ఉద్యమంహరించవలసిన కార్యాచరణపై చర్చించారు.

సమావేశం

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ నుండి పాల కొల్లును ఇదివరకే అయిన శాసనసభ్యులు పీఠాధిపతి ఇన్‌స్పెక్టరు శ్రీ సత్యనారాయణను పీఠాధిపతి, కొత్తగా వచ్చిన ఇన్‌స్పెక్టరుకు స్వాగతం చెప్పేందుకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఈ నెల 9 వ తేదీ సభను ఎర్పాటు చేసింది.

సభను మున్సిపల్ కౌన్సిలరు శ్రీ టి. వి. రత్నం ప్రారంభించారు.

సహకార వ్యవసాయ క్షేత్రాల విచారణ

కమిటీ అమలాపురం రాక

అంబాజీపేట, జూలై 13

తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తరపున ఒక ప్రతినిధివర్గం ఈనెల 6 న అమలాపురంలో సహకార వ్యవసాయ క్షేత్రాల సొసైటీల విచారణ కమిటీని కలుసుకున్నది.

ఈ కమిటీకి శాసనసభ్యులు శ్రీ జి. కనకయ్య నాయకత్వం వహిస్తున్నారు.

కోనసీమ సెంట్రల్ డెల్టాలోని సహకార కౌన్యటం, సొసైటీ వెనుకొంటున్న సమస్యల గూర్చి ప్రతినిధి వర్గం వివరించింది. అంక టూములను సొసైటీలకు వట్టాల కివ్వాలన్నారు.

ఈ ప్రతినిధివర్గంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఇ. దేవదానం రాష్ట్ర కార్యదర్శి శ్రీ బి. వెంకట నరసయ్య రామాజులు లంక సర్పంచ్ శ్రీ బి. బ్రహ్మానందం, మునేపల్లి సహకార వ్యవసాయ క్షేత్రం అధ్యక్షులు శ్రీ కె. చిన సుబ్బారావు వున్నారు.

మామిడికుదురు గ్రామస్థులకు ఇళ్ళస్థలాలకు పట్టాలు

అమలాపురం, జూలై 14

అమలాపురంలో ఈనెల 8 న జరిగిన ఒక సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి మామిడికుదురు గ్రామస్థులకు 20 ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీచేశారు. రు. 100 ల ఖరీదు చేసే మట్టాలను అమలాపురం చేనేత కార్మికులకు ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హెచ్. నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కలుసుకొని సమ్మె కాలపు వేతనాలు కోరుతూ ఒక మెమొరాండం యిచ్చారు. మరికొన్ని ఉపాధ్యాయ సమస్యలను పేర్కొన్నారు.

రేడియో

శుక్రవారం జూలై 16

శక 1893 ★ ఆషాఢ 25

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం : 6.00 వందేమాతరం, భక్తి గీతం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. దేవీస్తుతి, నాదస్వరం: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 పాలం పనులు: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.10 ప్రాంతీయ సంగీతం. 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 హై. రిలే: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉదయపు ప్రాథమిక వార్తాశాలలకు: 12.05 చిత్ర తరంగిణి: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తడబే మండలి: 1.30 అం. వా: 1.40 పనిడి పంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 విరామ సంగీతం: 2.10 ఉన్నతపాఠశాలలకు: 2.30 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.30 హైదరాబాద్ వలె: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 విద్య వర్తనం: 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6.30 చిత్ర తరంగిణి: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.40 విరామ సంగీతం: 7.45 సంకీర్తనం: 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 రాజ్యలక్ష్మి శ్రీనివాస్ గాత్రం: 9.00 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 వి. రిలే: 12.05 చిత్రసీమ: 12.20 హిందీ పాఠం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళా మండలి: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన. లలితసంగీతం: 2.10 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 లలితసంగీతం: 5.55 ప్రసార విశేషాలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా. (హైదరాబాద్, కడపలమాత్రమే): 6.25 వ్యవసాయదారులకు: 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా: 7.15 వ్యవసాయం, గృహపరిశ్రమలు: 7.30 చిత్రసీమ: 7.45 సమైక్యభారతి: 8.00 చిత్రసీమ: 8.15 ఆంగ్ల ప్రసంగం: 8.30 విరామ సంగీతం: 8.35 ఈ రోజు పార్లమెంటులో: 8.45 ఎ

విశాలాంధ్ర

1971 జూలై 15 గురువారం

బీహార్ సంక్షోభం

ప్రగతిశీల విధాయక దళ్ సంధాన కమిటి ఆమోదించిన, భూసంస్కరణ బిల్లును, పట్టణ ఆస్తులపై పరిమితి బిల్లును వ్యాసు చేయకుండానే జూలై 10న శాసనసభను నిరవధికంగా వాయిదా వేయటంతో బిహార్ కాంగ్రెసు నాయకత్వం, తనకు తానై ఒక సంక్షోభాన్ని సృష్టించుకున్నది

ఇది కేవలం వాగ్దాన భంగం మాత్రమే కాదు. ప్రభుత్వాన్ని బలపరు సున్న కమ్యూనిస్టు పార్టీ, పి యస్. పి వంటి వామపక్ష పార్టీలను అవమాన పరచే చర్య కూడా.

కనుకనే, బీహార్ ప్రభుత్వం ఇక ముందు తీసుకునే చర్యల మంచి చెడ్డల (రాతిపదికపై మాత్రమే, తమ పార్టీ తోడ్పాటు ఆధారపడి ఉంటుందని రాష్ట్ర) కమ్యూనిస్టు కార్యవర్గం సృష్ట పరచింది.

భూ సంస్కరణల బిల్లు. పట్టణ ఆస్తుల గరిష్టి పరిమితి బిల్లులకు ప్రత్యేక ప్రాధాన్యమున్నది.

భోలాపాశ్వాన్‌కు పూర్వం అధికారంలో ఉన్న కర్పూరీ ఠాకూర్ మంత్రివర్గం ఈ సంస్కరణలను అదే పనిగా వాయిదా వేస్తూ వచ్చింది. జనసంఘ్, సిండికేట్‌ల బలంపై ఆధారపడిన, కర్పూరీ ఠాకూర్, ఆ పార్టీల వత్తిడికి లొంగి, తన పార్టీ విన యస్. యస్ పి కార్యక్రమానికి కూడా ద్రోహం చేశాడు.

కర్పూరీ ఠాకూర్ మంత్రివర్గ పతనానంతరం కమ్యూనిస్టు, ప్రజా పార్టీల తోడ్పాటుతో ఏర్పడిన కాంగ్రెసు మంత్రి వర్గం, సహజంగానే, తన ఉనికికిగల నార్థకతను నిరూపించుకోవలసి ఉంది. పై రెండు బిల్లులను వ్యాసుచేయటం అందుకు తొలి చర్య.

గరిష్ట పరిమితిని 20 ఎకరాల నుండి 10 ఎకరాలకు తగ్గించాలని, 5 లక్షల విలువకు మించిన పట్టణ ఆస్తులపై పరిమితి విధించాలని పై బిల్లులు నిర్దేశిస్తున్నాయి

ఈ బిల్లులను వ్యాసు చేయకుండా, ప్రభుత్వోద్యోగుల సమ్మె నాకుతో, భోలా పాశ్వాన్ శాసనసభను ఆకస్మికంగా వాయిదా వేసి కేంద్ర నాయకులతో చర్చలకై ఢిల్లీ వెళ్ళారు.

కాంగ్రెసుపార్టీలో నేటికీ బలీయంగా ఉన్న భూస్వామ్య వర్గాల వత్తిడికి లొంగి ముఖ్యమంత్రి ఇలా చేసినట్లు స్పష్టం. కమ్యూనిస్టుపార్టీని దూషిస్తూ కాంగ్రెసు శాసనసభ్యుడు రామానందసింగ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సమావేశంలో చేసిన ప్రసంగం కూడా ఇందుకు తార్కాణం.

భోలాపాశ్వాన్, కాంగ్రెసుపార్టీ సభ్యులు కాదు. ఐనా కాంగ్రెసుపార్టీపై ప్రధానంగా ఆధారపడే ఆయన ముఖ్య మంత్రిగా ఉన్నారు.

తాజా వార్తల ననుసరించి పై రెండు బిల్లులను ఆర్డినెన్సు ద్వారా అమలు జరపవలసిందిగా కేంద్ర కాంగ్రెసు నాయకత్వం సూచించినట్లు తెలుస్తున్నది. ఇదే నిజమైతే బీహార్ సంక్షోభానికి కారణమైన ఒక అంశం తొలగినట్లే

కేంద్ర మంత్రులు, కాంగ్రెసు నాయకులు అయిన శ్రీ యల్. యన్. మిశ్రా ప్రభృతులపై వచ్చిన అవినీతి ఆరోపణల విచారణకు వెనుకటి మంత్రి వర్గం దత్తాకమిషన్ నియమించింది. ఆఖరు క్షణంలో కర్పూరీఠాకూర్ చేపట్టిన ఈ చర్య ఆంతర్యం ఏదైనా, ఆ కమిషన్‌ను మొత్తం రద్దు చేయాలని ప్రస్తుత మంత్రివర్గం యత్నించటం ఏ మాత్రం సమంజసం కాదు. కమిషన్ విచారణ జరిపి ఆరోపణలు రుజువైతే తగు చర్యలు తీసుకోవటం ద్వారానే మంత్రివర్గం సత్ప్రాంపదాన్నులను నెలకొల్పినట్లవుతుంది. బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం యిదే వైఖరి చేపట్టింది.

ఈ సమస్యపట్ల కాంగ్రెస్ నాయకత్వం తనఅనుచిత వైఖరిని విడనాడుతుందా? లేక అవినీతి ఆరోపణలున్న కాంగ్రెస్ నాయకులను సమర్థించే, అప్రతిష్టాకర వైఖరినే కొనసాగిస్తుందా?

పెంటగన్ రహస్య పత్రాలు - వాటి పరిణామాలు

31 సంవత్సరాల క్రితం హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభించి సమ్మతి, ఆయన మొదట పోలెండు మీద దాడి చేశాడు. ఈ అమాయక దేశంపై దాడికి ఒక కుంటిసాకుగా తన స్వంత ఏజెంట్లను పోలిష్ పై నివాసికాలుల వేషాల్లో పోలెండ్ పంపింది. వాళ్ళచేత, సరిహద్దు ప్రాంతంలో వున్న గ్లైవిట్జ్ అనే పట్టణంలో జర్మన్ రేడియోస్టేషన్‌పై దాడి చేయించాడు.

ఉత్తర వియత్నాంపై దాడి చేయడానికి అమెరికా కూడా యిదే విధంగా టోంకిన్ సింధుశాఖ సంఘటన కుంటిసాకుగా ఉపయోగించుకున్నదని నిపుణులు భావిస్తున్నారు. టోంకిన్ సింధుశాఖ సంఘటన పెంటగన్ సృష్టించిందేనని పరిశీలకులు ఎన్నడో ఊహించారు. వియత్నాం యుద్ధానికి నందు పెంచిన కొన్ని అధికార పత్రాల సమాచారాన్ని న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్ యింకా కొన్ని అమెరికన్ వార్తాపత్రికలు ప్రచురించడంతో, యీ అధికార పత్రాల ద్వారా అమెరికా పాత్ర మరింత స్పష్టంగా బయట పడింది.

ఇంతేవరకూ ప్రచురింపబడిన రహస్య పత్రాల్లో బయటపడిన ముఖ్య విషయం, మాజీ అధ్యక్షుడు లిండన్ బి. జాన్సన్ యొక్క కపటనాటకం. రెండు నాల్కల వైఖరి. అమెరికాఅధ్యక్ష ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలోనే, ఉత్తర వియత్నాంపై బాంబుల వర్షం కురిపించాలని, దక్షిణ వియత్నాంలో పూర్తిగా తోడ్పాటు చేసుకోవాలన్న రహస్య నిర్ణయం జరిగి పోయింది.

ఎన్నికలలో ప్రెసిడెంట్ జాన్సన్, సెనేటర్ గోల్డ్‌వాటర్ మధ్య తీవ్రమైన పోటీ జరిగింది. ఉత్తర వియత్నాంపై పూర్తిగా దాడి చేయాలని సెనేటర్ గోల్డ్ వాటర్ ప్రచారంచేస్తే, వియత్నాంలో జోక్యం కలగజేసుకోవటానికి అమెరికాను సన్నద్ధం చేయటం అవసరమని జాన్సన్ ప్రచారం చేశాడు. వియత్నాం యుద్ధానికి అమెరికాను సన్నద్ధం చేయటం ఎంతవరకూ సమంజసమైనదనే విషయం ఆ తరువాత ఎన్నికల్లో ఓటు మేదవలేదు

ఎన్నికల్లో ప్రెసిడెంట్ జాన్సన్, సెనేటర్ గోల్డ్‌వాటర్ మధ్య తీవ్రమైన పోటీ జరిగింది. ఉత్తర వియత్నాంపై పూర్తిగా దాడి చేయాలని సెనేటర్ గోల్డ్ వాటర్ ప్రచారంచేస్తే, వియత్నాంలో జోక్యం కలగజేసుకోవటానికి అమెరికాను సన్నద్ధం చేయటం అవసరమని జాన్సన్ ప్రచారం చేశాడు. వియత్నాం యుద్ధానికి అమెరికాను సన్నద్ధం చేయటం ఎంతవరకూ సమంజసమైనదనే విషయం, దక్షిణ వియత్నాం పరిస్థితి తెలియజేస్తాయి అన్న భావం అధ్యక్షుడు అతని వందిమాగధులు నరనరాల్లోను పున్నదని యింతవరకూ వెల్లడైన రహస్య పత్రాలు బట్టి తెలుస్తూంది

"ప్రచారంలో అమెరికా తన స్థానం నిలబెట్టుకునే విషయం చూడు. దక్షిణ వియత్నాం యుద్ధం ఎంత లెక్కచేయవలసిన విషయంగా పరిణమించిందో తెలిపే పత్రిక (రహస్య పత్రాలు) తెలియజేస్తోంది" (న్యూయార్క్ టైమ్స్ జూన్ 14)

యుద్ధానికి యింతకన్నా యింకేయిరా దారుణ కారణం వుండుందా అని ప్రశ్నించిన కంటే వియత్నాం ప్రజలు యిన్నాళ్ళు యుద్ధాన్ని ప్రతిఘటిస్తూన్నారని తమ దేశ స్వాతంత్ర్యం నిలబెట్టుకోవటానికి కాదు, అత్యంత సంపన్నవంతమైన పెట్టుబడిదారీ దేశ సైనికశక్తిముందు తలలు వంచడానికి యిష్టపడని ప్రపంచదేశాలకోసం వియత్నాం ప్రజలు పోరాడుతున్నారు.

అమెరికన్ సమాజం ఎంత స్వేచ్ఛగా వుందీ: ఎంత బహిరంగంగా వుందీ అన్న విషయంపై అమెరికాలోనూ, ఇతర తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. పెంటగన్‌లోనూ, సి. ఐ. ఎ. ఆఫీసులో కొంత మంది కూర్చుని ఏకోపక్ష కుంటిసాకు పుట్టించి దేశాన్ని యుద్ధంలోకి దింపుతారు అలాంటప్పుడు అది నిజమైన స్వేచ్ఛా సమాజంగా ఎలా చెప్పగలరు?

అమెరికా ప్రతిష్ట పేరుతో ఎన్నో వేల మైళ్ళ దూరంలో యుద్ధం చేయడానికిగాను అధ్యక్షుని ప్రతిపాదనను అంగీకరించి పార్లమెంటు మోసపోయిందన్న విషయం అమెరికాలోని యావత్తు ప్రజాతంత్రవాదులను నిర్గుచేస్తుంది విషయం.

ప్రపంచం తన స్వంత విధేయాంగ విధానాన్ని అనుసరించడానికి అనుమతించడన్నది విషయం ఏ సెనేటర్తైనా ఎలా నమ్ముతాడో నేను ఊహించలేకుండా వున్నాను వినేటప్పుడు మాక్‌గవర్న్ పేర్కొన్నాడు "ఇది అసమంజసం ఇన్ని సంవత్సరాలబాటు మేము మోసపోవడమన్నారు" అని మాక్‌గవర్న్ అన్నారు.

కోర కొండ ప్రాంతం పంట భూములకు నీరు

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి డిమాండ్

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

రాజమండ్రి. జూలై 14

కోరుకొండ ప్రాంతాలలో పంట భూములకు నిటి సరఫరా గ్యారంటీ చేయాలనీ తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది.

రాజమండ్రి తాలూకా తొర్రిగడ్డ పంపింగు స్కీము ద్వారా కోరుకొండ, కాపవరం, జంబూ పట్టణం, బూరుగుపూడి, జగన్నాథపురం, జుబ్బంపేట గ్రామాల పంట భూములకు నీరు సప్లయి చేయటకు కాలువలు కూడా త్రవ్వి సుమారు ఆరు సంవత్సరాలైనది,

ఇంతవరకు ఈ భూములకు నీరు సరఫరా జరగలేదు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకువస్తే మొదటి పంటకు (నారువా) నీరు అందజేస్తామని చెప్పారు. కాని మొదటి పంట కాలమంతా వర్షాకాలంకావడం వలన యీ భూములు ముంపులో వుంటాయని అంటే రెండవపంట (దాళ్ళు) పండించుకోటానికి నీటినూ నీరు సప్లయి చేయవలసినదిగా కోరుకుంటిని. కాని అది ఆశ్చర్యమన్నట్లు తెలిసింది

ముంపులో వుండే యీ గ్రామాల భూములు సారవంతంకు సాధ్యం కాదనే విషయం స్కీము అమలు జరిపినప్పుడే స్పష్టం అయింది

ఇదేగాక కోరుకొండ, మీదుగావచ్చే మ్యాం వరదకు అయిన చెరువుపద్దతి లిఫ్టు పంట చెరువులకు నీరు సప్లయిచేస్తే వర్షాధారంమీద ఆధారపడి వున్న దొసరాయిలల్లి, బూదరుగుపూడి, జగన్నాథపురం గ్రామాలలో సారవంతంకు గ్యారంటీ ఏర్పడుతుందని ప్రజాభిప్రాయంగా వుంది.

ఈ స్కీములు అమలుజరిగితే నిత్యం అనావృష్టికి గురయ్యే యీ పాంతాలలో గ్యారంటీగా పంటలు పండటానికి అవకాశం ఏర్పడుతుంది.

మహిళా సంఘంచే బంగ్లాదేశ్ నిధి

విజయవాడ, జూలై 13

విజయవాడ పట్టణంలో పట్టణ మహిళా సంఘం హనుమాన్ పేట బాలలోగడ వసూలు చేసిన రు. 112 లతో మొత్తం 168 లు బంగ్లాదేశ్ నిధికి వసూలు చేశారు.

ఈ దళంలో పి. రూపాలక్ష్మి. నాగమ్మ. రాములమ్మ. వెంకాయమ్మ వున్నారు.

"మిస్టర్ ఆంధ్రా ఈస్టు జోనల్" వెయిట్ లిఫ్టింగ్ పోటీ

రాజమండ్రి, జూలై 13

తూర్పు గోదావరిజిల్లా వెయిట్ లిఫ్టింగ్ అండ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ తరపున స్థానిక గౌతమీ వ్యాయామ కళాశాల అధ్వర్యాన కళాశాల ఆవరణలో ఆగస్టు 1 వ తేదీ ఉదయం 8 గంటలనుండి సాయం త్రం వరకు "మిస్టర్ ఆంధ్రా ఈస్టు జోనల్" పోటీ జరుగుతుంది.

ఈపోటీలు శ్రీకాకుళం, విశాఖ ఉభయ గోదావరి జిల్లాలకు మాత్రమే పరిమితమయ్యాయి

ఉత్సాహమున్నవారుజిల్లా అసోసియేషన్ ద్వారా పోటీలో పాల్గొనవచ్చు.

విస్సాకోడేరు సమితి బి.డి.ఓకు వీడ్కోలు

భీమవరం, జూలై 14

భీమవరం తాలూకా విస్సాకోడేరు ఎంపాయతీ సమితి బి.డి.ఓ. శ్రీ జె సింహాచలం బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సభ జరిగింది. శ్రీ ఎరకరాజు వెంకట్రాపురాజు అధ్యక్షత వహించారు.

బదిలీ కాబడిన బి. డి. ఓ శ్రీ సింహాచలం ప్రసంగిస్తూ 3సంవత్సరాల్లో 6 లక్షల రూపాయలు గ్రాంటులున్నా అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని చెప్పారు.

నూతనంగా వచనీస్కీకారం చేసిన బి డి. ఓ శ్రీ పార్వతీశంకూడా ప్రసంగించారు.

ఆళ్ళగడ్డ శ్మశానానికి దారి మూసివేత

ఆళ్ళగడ్డ. జూలై 14

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో శ్రీ లక్ష్మీ నరసింహ అయిల్ మిల్లు ఎదుటనున్నరాస్తా ఆనాటికి శ్మశానానికి పోవుదారిగా వుండూ వచ్చింది, అమిల్లు యజమానులు రస్తాలేదనే సాకుతో స్థానిక మున్సిఫ్‌కోర్టులో సంబంధిత పై దావా వేశారు. కోర్టు వారికి వ్యతిరేకంగా తీర్పు చెప్పింది.

ఆ తర్వాత జిల్లా కోర్టులో అప్పీలుచేశారు. కోర్టు మిల్లు యజమానులకు అనుకూలంగా తీర్పు యిచ్చింది.

ఆ తర్వాత పంచాయతీ హైకోర్టులో అప్పీలు చేసింది హైకోర్టు కూడా యజమానులకు అనుకూలంగా తీర్పు యివ్వడంతో శ్మశానానికి వెళ్ళేదారి మూతబడింది.

తిరుపతి ఇస్కాన్‌శాఖ సమావేశం

తిరుపతి జూలై 14

తిరుపతిలో కృష్ణ బాబా క్లాసులు వాయిదా పడకుండా వుంచేందుకు కేంద్ర ఇస్కాన్ జాతీయ సమితి శ్రద్ధవహించాలని తిరుపతి ఇస్కాన్‌శాఖ సర్వసభ్య సమావేశం తీర్మానించింది

స్థానికశాఖ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ కె అనంతాచారి అధ్యక్షత వహించారు.

బోనియట్ వ్యోమగాముడు వ్యక్తికి సంతానం వెలిబుచ్చుతూ తీర్మానం ఆమోదించారు.

ప్రధాన కార్యదర్శి తన వివేదిక సమర్పిస్తూ కేంద్రం, రాష్ట్ర శాఖలతో తమ శాఖకు వున్న సంబంధాలను వివరించారు

బంగ్లాదేశ్ స్వతంత్ర పోరాట వీరులకు అందజేయుటకు నిధులు అందచేసిన రు. 80 విరాళం యిచ్చారు.

తృతీయ పట్టణ ఇస్కాన్ మహోత్సవము ఆగస్టు 15 వ తేదీ నిర్వహించాలని మరొక తీర్మానంలో నిర్ణయించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రష్యన్ భాషాబోధనకు ఉపాధ్యాయులు లభించే చేట్టులేరని అందువలన రష్యన్ భాషాప్రేమికులు వాయిదా ఏడేళ్ళమాటముందని విశ్వవిద్యాలయాధికారులు అంటున్నారు. అందు వలన ఉపాధ్యాయుల్ని పంపేబాధ్యత కేంద్ర ఇస్కాన్ సమితి వహించాలని సమావేశం కోరింది.

మత ఘర్షణలు రెచ్చగొట్టేందుకు పాక్ ప్రయత్నం

ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, జూలై 13

భారతదేశంలో మతఘర్షణలు రెచ్చగొట్టేందుకు పాకిస్తాన్ పాలకులు ప్రయత్నిస్తున్నారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విమర్శించారు

"బంగ్లాదేశ్"పై రేపక్కడ జరగనున్న ఒక సమ్మేళనం సందేశం పంపుతూ ప్రధాని యీ విమర్శచేశారు

జమ్మెతలి. ఉలేమా - యిహింద్ అధ్యక్షుడు రేపక్కడ జరగనున్న యీ సదస్సును విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రారంభిస్తారు.

"బంగ్లాదేశ్‌లో ప్రజల హక్కులను త్రోసిపుచ్చి, వారిని అమానుషంగా పైశాచిక మారణ వెయటాన్ని మనం చూస్తున్నాం. బంగ్లాదేశ్ ప్రజలకు మనం సానుభూతి ప్రకటించి, మద్దతు యిస్తున్నాం పాకిస్తాన్ వాళ్ళకులు దీనికి పూర్తిగా విరుద్ధంగా పురిమేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆమె తమ సందేశంలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ ప్రజలు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారనిఆమెఅన్నారు.

ఏలూరు మున్సిపల్ కౌన్సిల్లో ప్రతిపక్షం విజయం

ఏలూరు, జూలై 14

1971 మున్సిపాల్టీ సవరణ చట్టాన్ని అనుసరించి మున్సిపల్ కౌన్సిలర్లు మరియు ఉద్యోగుని యొక్క కమిటీకి ఒక సభ్యుడ్ని కాంట్రాక్టు కమిటీకి ఒక సభ్యుడ్ని ఎన్నుకొనుటకు ఈనెల 12వ తేదీన కౌన్సిల్ సమావేశమైనది.

మున్సిపల్ కౌన్సిలర్లలో అధికాంశంవున్న కాంగ్రెసువార్టీ మెజారిటి సంపాదించ లేకపోయినందున తన ఎక్స్ అఫీషియో సభ్యుడును నిలబడ లేదు. ప్రతిపక్షం తరపున కాంట్రాక్టు కమిటీకి శ్రీ యం హెచ్ జియా ఉద్యోగి యియుక్త కమిటీకి శ్రీ యస్. ఇ. ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కమ్యూనిస్టు పార్టీ శాఖా మహాసభలు

దేవరకొండతాలూకాలో

దేవరకొండ, జూలై 13

దేవరకొండ తాలూకా గుండ్లపల్లి గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ మహాసభ యిటీవల జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. రామకృష్ణ రాజకీయ రిపోర్టు చ్చారు

శ్రీ వి. చెన్నకృష్ణారెడ్డి కార్యదర్శిగా, శ్రీ ఎ. నర్సింలు సహాయ కార్యదర్శిగా 7 గురితో శాఖ కమిటీ ఎన్నికైంది

గోసకొల్లు శాఖ

దేవరకొండ తాలూకా గోసకొల్లు శాఖ మహాసభ జరిగింది శ్రీ వి. లింగయ్య కార్యదర్శిగా, శ్రీ నూకి శాఖ సహాయకార్యదర్శిగా 5 గురితో శాఖ కమిటీ ఎన్నికైంది.

భూనాపురం శాఖ

భూనాపురం శాఖ మహాసభ ఇటీవల జరిగింది.

శ్రీ టి శేషారెడ్డి కార్యదర్శిగా, శ్రీ వి. గారయ్య సహాయ కార్యదర్శిగా, 7 గురితో కమిటీ ఎన్నికైంది

దాసరి కమికపూర్

దాసరి కమికపూర్ గ్రామ శాఖ మహాసభ జరిగింది శాఖ కార్యదర్శిగా శ్రీ గార్లపాటి రాముడు. సహాయ కార్యదర్శిగా శ్రీ అంగారెడ్డి ఎన్నికయ్యారు.

పెదమూల సెంటర్ శాఖ

పెదమూల సెంటర్ శాఖ మహాసభ యిటీవల జరిగింది.

శ్రీ పుంగ్ల వెంకటయ్య కార్యదర్శిగా శ్రీ చెరికాని దాల్ నర్సింహారెడ్డి సహాయ కార్యదర్శిగా కమిటీ ఎన్నికైంది.

కాచరాజుపల్లిశాఖ

కాచరాజుపల్లి గ్రామశాఖ మహాసభ యిటీవల జరిగింది

శ్రీ నేతాళ్ళ బిల్లయ్య కార్యదర్శిగా, శ్రీ బొమ్మి ఇద్దయ్య సహాయ కార్యదర్శిగా 4 గురితో కమిటీని ఎన్నుకున్నారు.

బొగ్గులదొన శాఖ

బొగ్గులదొన గ్రామ శాఖ మహాసభ ఇటీవల జరిగింది.

శ్రీ ఎన్. వెంకట నారాయణ కార్యదర్శిగా, శ్రీ ఎకుల నుల్లయ్య సహాయకార్యదర్శిగా 9 గురితో కమిటీ ఎన్నుకోబడింది.

పై మహాసభ అవ్వటంలో లాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. రామారావు, ఎస్. వాసుదేవ్, తాలూకా సమితి కార్యదర్శి శ్రీ వి. రామకృష్ణ పాల్గొని రాజకీయ రిపోర్టిచ్చారు.

విశాలాంధ్ర వారి వత్తిక చందాలు కట్టుటకు నిర్ణయించారు

తవక్లాపురం శాఖ

తవక్లాపురం గ్రామశాఖ మహాసభ ఈ నెల 4 న శ్రీ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది

ముందుగా సోయుజ్ వ్యోమగాముల మృతికి సంతాపం తెలియజేశారు.

దర్శిలి అనంతరం కార్యదర్శి వివేదిక ఆమోదింపబడింది.

శ్రీ ఎ పద్మయ్య కార్యదర్శిగా. శ్రీ జి. పోతులింగం సహాయకార్యదర్శిగా 9 మందితో కమిటీ ఎన్నికైంది.

జనసంఘ్ భూస్వాములపై కేసులు

ఆర్మూరు తాలూకాలో

నిజామాబాద్, జూలై 14

నిజామాబాద్ జిల్లా ఆర్మూరు తాలూకా వన్నెపేటకు చెందిన రాజా ఎ వి నారాయణరెడ్డి, లింగారెడ్డి మున్నగు ఆయిదుగురు భూస్వాములు ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంలో నెవసందిగ్రామ ప్రజలను భయపెట్టి తుపాకి చూపెట్టి కాల్చివేయుదామని తమకు ఓట్లు వేయాలని బెదిరించారు.

కాన గ్రామ జనసంఘ కార్యకర్తలైన ఆయిదుగురు భూస్వాములపై కేసులు పెట్టిండ్రాయి. కోర్టు సమన్లు మంగ్లను వుచ్చుకున్నారు. మిగతా వారు ఎరారీలో వున్నారు.

ఈ భూస్వాములలో ఇద్దరు అనేకగ్రామాలలో తగాదాలు పెంచడం-పంచాయతీలు నిర్వహించి తీర్పులు చెప్పడం, ప్రజలకు అరిమానాలు వేసి నిర్బంధంగా వసూలుచేసి కాజేయడం పరిపాటయింది.

కోర్టులు, పోలీసు డిపార్టుమెంటు ఉన్నా నీరు యిష్టా రాజ్యంగా ప్రవర్తిస్తూ వుంటారు. నేటికి నీరు చేస్తున్న అమాయకులపై ప్రభుత్వం నిరూ వేసి కేసులు పెట్టినా అధికారులను లొంగదీసుకొంటారని ప్రజలు భావిస్తున్నారు.

మిగులు భూమి ఆక్రమణకు సన్నాహాలు

సిద్ధిపేటతాలూకా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

సిద్ధిపేట, జూలై 14

ఆగస్టు 21 నుండి 27 వరకు మిగులు భూమి ఆక్రమణ ఉద్యమం నిర్వహించాలని మెదక్ జిల్లా సిద్ధిపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సర్వసభ్య సమావేశం తీర్మానించింది

ఈ సమావేశానికి శ్రీ ఎం. బాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశానికి జిల్లా సమితి కార్యదర్శి శ్రీ ఎ గురువారెడ్డి హాజరై ప్రదేశ్ సమితి నిర్ణయాలు, రాజకీయ వివేదిక యిచ్చారు.

తర్వాత తాలూకా సమితి కార్యదర్శి శ్రీ సిరాజుద్దీన్ కార్యకలాపాల వివేదిక ప్రవేశపెట్టారు.

పార్టీ సభ్యత్వం పూర్తి చేయాలనీ, జూలై 25, 26 తేదీలలో దుద్దెడ గ్రామంలో తాలూకా పార్టీ మహాసభ జరుపాలని నిర్ణయించారు

శ్రీ ఎం రహమతుల్లా మృతికి సంతాప తీర్మానం ఆమోదించారు

ఉథాంట్‌తో సమర్‌సేన్ చర్చలు

బి రా స. జూలై 13

ఐ రా సలో భారతి రాయబారి శ్రీ సమర్ సేన్ ఐ రా స ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను నిన్న కలుసుకొని బంగ్లాదేశ్ పరిస్థితిని భారత్‌లోని శరణార్థుల సమస్యను గురించి చర్చలు జరిపారు

బరాకోలో శరణార్థులు తిరిగి తమ స్వదేశం వెళ్ళేందుకు వీలుగా, తూర్పు సెంగాల్‌లో మామూలు పరిస్థితి నెలకొల్పేందుకు ఐ రా. స. కృషిచేయాలని ఉథాంట్‌కు శ్రీ సమర్‌సేన్ నచ్చచెప్పినట్లు తెలుస్తూంది.

సోవియట్‌లో కన్నడ చలన చిత్రోత్సవం

ఆగస్టు 14, 15 తేదీలలో

మద్రాసు, జూలై 13

మైసూరు రాష్ట్ర ఇస్కాన్ కృషి ఫలితంగా ఇస్కాన్ జాతీయ సమితి సహకారంతో మొట్ట మొదటి సారిగా సోవియట్ రైలో రష్యాలోను సోవియట్‌లోని యితర రిపబ్లిక్కుల ప్రధానగరాలన్నిటిలోను కన్నడ భాషల చిత్రోత్సవాలు ఆగస్టు 14. 15 తేదీల్లో ప్రారంభ మవుతాయి

రైలోరష్యా రిపబ్లిక్‌కూ, మైసూరురాష్ట్రానికి యిస్కాన్ ద్వారా ప్రత్యేక సంబంధాలున్నాయి అందులోంచి ప్రధాన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

కన్నడ చలనచిత్రోత్సవానికి ప్రఖ్యాత నటి కల్పన. ప్రఖ్యాత దర్శకుడు కృష్ణస్వామి, బెంగళూరు ఇస్కాన్ అధ్యక్షులు ప్రొఫెసర్ రామకృష్ణ వత్తుగా గల ఇస్కాన్ బృందం వెళ్తుంది.

ప్రపంచ పోటీలో ఇస్కాన్ నాయకులకు బహుమతులు

సోవియట్ ఆర్మీనియా 50 వ వార్షికోత్సవ సందర్భంగా అతటి స్నేహ సంఘం జరిపిన అంతర్జాతీయ పోటీ (ఆర్మీనియా గురించి మీకేమి తెలియదు)లో ద్వితీయ బహుమతి పొందిన చలన చిత్రదర్శకుడు ఇస్కాన్ కార్యకర్తకుడిక్కింది.

మాస్కో ఇస్కాన్ జాతీయ సమితి కార్యదర్శి హక్క సంఘ సభ్యులు శ్రీ కొండేపూడి శ్రీనివాసరావు బంగళూరు ఇస్కాన్ ప్రధాన కార్యకర్తలకు అభినందించింది

సభలు - సమావేశాలు

గుంటూరుజిల్లా పత్తేనపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టి మహాసభ పటిదం గ్రామంలో ఈనెల 18 వతేదీన జరుగుతుంది. సభకు జిల్లా సమితి సహాయ కార్యదర్శి శ్రీ వల్లూరు గంగాధరరావు హాజరౌతారు. రాత్రి జరిగే బహిరంగసభలో శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తారు.

* * *

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) జనరల్ కౌన్సిల్ సభ్యులు. ఆహ్వానితుల సమావేశం ఈ నెల 17. 18 తేదీలలో విజయవాడలో జరుగుతుంది.

* * *

గవర్నమెంటు పూర్ గోడౌను. మరియు సెంట్రల్ వేర్ హౌస్‌లలో పని చేయుచున్న ఆంధ్రప్రదేశ్ మూట కార్మిక సంఘాల కన్వెన్షన్ ఈ నెల 18 వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ రామగోపాల్ వృత్తంలో (రైల్వేస్టేషన్ దగ్గర) జరుగుతుంది.

వినుకొండ ఆర్.టి.సి. డిపో అధికారి అక్రమ చర్యలు

వినుకొండ, జూలై 13

కుర్చేడు - విజయవాడ బస్సుపై వినుకొండ ఆర్. టి. సి. డిపో ఎస్. ఐ. సి. శ్రీ రామలింగం ఈనెల 9 న గుంటూరుకు అక్రమ రవాణా చేస్తున్న సుమారు 6 మోపుల కర్రలను పారెస్టు రేంజరు, పారెస్టు తమ సిబ్బందితో కలసి పట్టుకొని బస్సును నీలు చేసి కేసు రిజిష్టరుచేశారు.

ఆ బస్సులోనే వున్న వినుకొండ డిపో ఇన్‌ఛార్జి శ్రీ రామలింగం "కట్టెలునాపై నా యిష్టం అంటూ దీమాగా సమాధానం చెప్పాడు.

నెల క్రితంగా యీ డిపోకు క్రొత్తగా వచ్చిన యీ అధికారి డిపో కార్మికులపట్ల పక్షపాతంతో మరాలు కక్షగా యి లాంటి అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

పై సంఘటనపట్టి ఈ యన తన హోదాను చూపుకొని స్థానిక నాయకులతో కుమ్మకై కేవలం కొద్దిపాటి వ్యాపారిగానూ, అధికార దుర్వినియోగం చేస్తున్నదన్న వదంతు బస్సు పై ఘటన వాస్తవం చేస్తున్నది.

కనుక వెంటనే ఈయనపై అధికారులు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కార్యదర్శి శ్రీ రామమన్నార్.

వీరిరువురికి సోవియట్ చేత గడియారం బహుమతిగా యిటీవలే పంపబడింది. ప్రదేశ బహుమతి ప్రదేశ్ సోవియట్ మైత్రీ సంఘ కార్యకర్తలకు అభినందించింది

తుమ్మగొప్పులో హత్య

భీమవరం, జూలై 14

భీమవరం తాలూకా తుమ్మగొప్పు గ్రామములో ఈ నెల 6 వ తేదీరాత్రి శ్రీ కొయ్యాల గడి రాముడు అనే 60 సంవత్సరాలవృద్ధుని కొందరు వ్యక్తులు హత్య చేశారు.

అతని శవాన్ని తెల్లవారితే బుధవారం రోజున ఉదకకో రాత్రికి రాత్రి దహనం చేసి వేశారు.

కాల్వకు అడ్డంగా కట్టవేసి క్రింద చేలకు నీరు వెళ్ళకుండా రెండు రోజుల నుండి పైన వున్న రైతులు చేస్తున్నందువలన ఘర్షణలు జరిగాయట

శ్రీ కొయ్యాలగడ్డ రాముడుకు 24 ఎకరాల భూమి వుంటుంది. దానికి నీళ్ళు అందకపోవడంతో కాల్వలెంద పైకివెడితే కాల్వపైన అడ్డుకట్టవేసి క్రిందకు నీళ్ళరాకుండా చేసిన రైతులు కొందరు దారుణంగా హత్య చేసినట్లు చెప్పబడుతున్నది.

ఈ కేసు విషయం ఇప్పటకు ఆలస్యంగా అందినది. ఇంతవరకు పోలీసులకు రిపోర్టు అందలేదు. పోలీసులు ఎట్టి చర్య తీసుకోలేదు.

ఈలాంటి దుష్పరిణామములు భీమవరం తాలూకాలో మామూలయిపోయినది.

లిన రెండు కాలువలు

జాతీయ, అంతర్జాతీయ సమీక్షలకు
చదవండి
విశాలాంధ్ర
రాజకీయ వారపత్రిక

ANDHRA UNIVERSITY : WALTAIR

NOTIFICATION

The last date for the receipt of applications or admission into B. Pharm, B. E. and B. Tech. Courses only in A. U. College of Science&Technology, waltair and A. U. College of Engineering, Waltair has been extended to 20 th July 1971

Principal: A. U. College of Science & Technology, Waltair.
Principal: A. U. College of Engineering, Waltair.

జమ్మూవారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

పిల్లల లివర్ వ్యాధులకు అధాం పడదగినది
జమ్మూ వారి లివర్ క్యూర్

సింపుల్ లివర్‌క్యూర్ బిళ్ళలు - కాంప్లెక్స్ లివర్‌క్యూర్ బిళ్ళలు - కాంప్లెక్స్ పర్పుల్ లివర్‌క్యూర్ బిళ్ళల రూపంలో లభించును - పిల్లల లివర్ వ్యాధులకు ఇన్‌హెరిటెడ్ హెపెటైటిస్ లివర్ వ్యాధులకు చాలా త్వరగా పనిచేస్తుంది.
వివరములకు వ్రాయండి
సోల్‌కన్సెషనైర్స్: మెస్సర్స్. జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్స్
1-8-522/18-ఏ చిక్కడపల్లి (స్వాతంత్ర్య హోటల్ వెనుక),
ముషీరాబాద్ (P.O.) హైద్రాబాద్-20 (ఆం. ప్ర.)
ఉపయోగించండి: జమ్మివారి "మిల్క్ లవ్ పెగ్నిషియా" అమ్లహారిణి, మరియు నూనె ఏరేచనకారి. "హుకో" కోరింత దగ్గుకు. "న్యూటిబోస్" ఆకలి పుట్టించి. శీఘ్ర శక్తిని పెంపొందించు టానిక్
తయారుచేయువారు: జమ్మి ఫార్మా క్యూటికల్ ఫ్యాక్టరీ, మద్రాసు-26

తెలుగులో
కొత్త సోవియట్ పుస్తకాలు

			పేజీలు	రు. పై.
1.	ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	—లెనిన్	365	1-40
2.	మేడే, విప్లవ కార్మికవర్గ మేడేచర్య	—లెనిన్	36	0.50
3.	సామ్రాజ్యవాదమూ-సోషలిజంలో చీలిక	—లెనిన్	24	0-30
4.	అతివాద బాల్య చాపల్యమూ-పెటి బూర్జువా చనస్తత్వమూ	—లెనిన్	"	0-60
5.	కమ్యూనిస్టు పథాళిక	—కార్ల్‌మార్క్స్&ఏంగిల్స్	84	0-30
6.	నిత్యజీవితంలో భౌతికశాస్త్రం-2	—పై. పెరెల్మాన్	294	3-70
7.	అమ్మ	—మక్సిమ్ గోర్కీ	391	3-00
8.	మక్సిమ్ గోర్కీ కథలు		182	2.40
9.	జమీల్యా	—చింగీజ్ ఐత్ మాతోవ్	101	0-40
10.	నీలం నోట్‌బుక్	ఇ. కజకేవిచ్	188	2-50
11.	వర్షంలో నక్షత్రాలు (పిల్లల కథలు)		104	2.00
12.	మంచినడత-రెండు పిల్లికూనలు	—ఎస్. మర్షాక్	18	0.45
13.	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు-	ఆగ్నియాబర్తో	16	0-50
14.	అన్నిటికంటె బలమైనదెవరు?-	—వలేరియ సుస్లోవ	20	0-80
15.	చిన్నారి చిరుతలు	జీ. లాప్షిన్	24	0-70
16.	మొసలికాజేసినసూర్యుడు	—కె. చుకవ్‌స్కీ	24	0-50
17.	కొమ్ముల గొఱ్ఱెపిల్ల	—ఎస్. చెయుషెవిచ్	24	0-80
18.	హనీకేక్సు పెడతానూ, తాయం పెడతానూ-	—తత్యానా మాత్వినా	24	1-00
19.	చిన్నారి కోడిపుంజు-బంగారు మేనిగౌను	—ఆ. వి. టాల్‌స్టాయ్	24	0-60
20.	వేర్వేరుచక్రాలు	—వి. సుతెయెవ్	24	0-50
21.	బాలల కథలు	లేవ్‌కారిస్తోవు		0-90

పోస్టేజీ అదనం - ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్డు :: విజయవాడ-2

విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్‌బజార్ :: హైదరాబాద్

ADMARK

బీతాహం, కరువులతో బంగ్లా ప్రజల దైన్య స్థితి

ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గ నివేదికలో వెల్లడి

వాషింగ్టన్, జూలై 13

తూర్పుబెంగాల్ ప్రజలు పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ సృష్టించిన భీతాహంస్థితిలో ప్రతుకులు వెళ్ళమారుస్తున్నారనీ ఆకలి పేగు మీతాం పిడుగుపాటుహానం చెస్తోందనీ ప్రపంచ బ్యాంకు మిషన్ ఒక రహస్య నివేదికలో వర్ణించింది.

ప్రపంచ బ్యాంకు డైరెక్టరేటు సభ్యులకు, ప్రత్యామ్నాయ సభ్యులకు ఆ నివేదిక పంచి పెట్టబడింది. ఆ నివేదిక కాపీ ఎ. పి. వార్తాసంస్థకు అధికార వర్గాల ద్వారా లభించింది.

జూన్ తొలి పక్షంలో తమ పర్యటన సందర్భంగా, తూర్పు బెంగాల్‌లో మామూలు పరిస్థితులు నెలకొనేందుకు వివరీతమైన ఆటంకాలు వున్నాయని అవుటే పరిస్థితి తమ నివేదికలో తెలిపాం.

తూర్పు బెంగాల్ రవాణా వ్యవస్థ నాశనం అయిపోయిందనీ, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచే ప్రధానమైన సమస్యలను అవగాహన చేసుకోవడంలో స్థానిక పరిపాలకులు పూర్తిగా విఫలమైపోయారనీ, అన్నిటికంటె ఎక్కువగా తూర్పు బెంగాల్ ప్రజానీకంలో పూర్తి భీతాహం వ్యాపించి వున్నదని ఆ నివేదిక వివరించింది.

ప్రపంచబ్యాంకు ప్రతినిధివర్గానికి బ్రిటిష్ పౌరుడు పీటర్ యం. కార్గిల్ నాయకత్వం వహించారు. దక్షిణాసియా శాఖకు యీయన అధికారి. ఈ ప్రతినిధివర్గం వివిధ దేశాలకు చెందిన అర్థశాస్త్ర నిపుణులు వ్యవసాయశాస్త్ర నిపుణులు, బ్యాంకింగ్ నిపుణులు, మొత్తం 9 మంది వున్నారు.

ఆ ప్రతినిధివర్గం, సమర్పించిన నివేదికలోని అంశాలను, పాకిస్తాన్ సహాయ కన్సార్టియంలోని 11 దేశాల ఆర్థికవేత్తలతో కూడిన కమిటీ పరిశీలన జరుపుతోంది.

వివిధ ప్రాంతాలలో ప్రయాణాలు చెయ్యడం ద్వారాను, పరిశీలన, ప్రశ్నలు, సమాధానాలను వడపోయడం, అభించిన సమాచారం ఎంతవరకు వాస్తవం, కాదు అనే అంశాన్ని అందరూ వేసేందుకు తాము సమాచారాన్ని సేకరించినట్లు ఆప్రతినిధివర్గం తన నివేదికలో తెలిపింది.

ఫిరంగిబోట్ల గస్తీకి పాక్ సైనికులస్వస్తి

న్యూఢిల్లీ, జూలై 12

బారిసాల్ తదితరకోస్తాప్రాంతాల్లోవిముక్తి సేనల కార్యకలాపాలు ఉధృత మవడంతో ఫిరంగిబోట్లపై గస్తీని పాక్ సైనికులు మానుకున్నారు.

రంగపూర్‌లో రోడ్ కమ్యూనికేషన్లను గెరిల్లాలు ఛిన్నాభిన్నం చేశారు. చిలాహాటిలో ఒక వంతెనను ధ్వంసం చేశారు. బురుంగమారివద్ద వాక్ సైనిక కేంద్రాలపై వారు కాల్పులు జరిపారు. ఈ పటన జరిగిన తర్వాత పత్నితలావద్ద సైనిక కేంద్రంపై మరో దాడి జరిగింది.

రంగపూర్‌లో ఒక ధాన్యం గిడ్డంగిని విముక్తి సేనలు ధ్వంసం చేశాయి. ఇద్దరు విద్రోహులను బందించారు.

కేరళ పి. యస్. పి. పై ఆరోపణల ఖండన

శ్రీ తంగప్పన్‌చే

కోజికోడ్, జూలై 13

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ఎడాకు బడి సువయోగించి నందునను, కేరళ ఐక్య సంఘటనలో వుండేందుకు తమ పార్టీ నిర్ణయం చేసిందని పి. యస్.పి. కేరళ శాఖపై చేయబడిన ఆరోపణను ఆ శాఖ కార్యదర్శి శ్రీ పాల్కుళంగర తంగప్పన్ నాయర్ ఖండించారు.

రాష్ట్రశాఖ ముఖ్యమంత్రి పలుకుబడికి లోనైందని తమ జాతీయ పార్టీ నాయకులు విమర్శించారనీ, అదివిధంగా కొందరు కేరళ యస్. యస్. పి. నాయకులు పి.యస్.పి.కి చెందిన ముగ్గురు శాసన సభ్యులను అచ్యుతమేనన్ బుట్టలో వేసుకున్నారని ఆరోపించినట్లు నేడిక్కడ పి. టి. ఐ కి నాయర్ చెప్పారు.

ముఖ్యమంత్రి సుమారు నెల రోజులపాటు దేశంలో లేరనీ, గతవారమే ఆయన దేశానికి తిరిగి వచ్చారని అన్నారు. ఇట్టిస్థితిలో అయన పేరును వివాదంలోకి తీసుకురావడం మంచిదికాదని కూడా ఆయన అన్నారు.

అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్‌కులంచం?

బెల్లంపల్లి, జూలై 13

ఈ నెల 4 వ తేదీ ఆదివారం నాడు అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ బెల్లంపల్లికి వచ్చి ఆదివారంనాడు దుకాణాలు తెరచి నందుకుగాను 25 మంది దుకాణదార్లపైన కేసులుపెట్టారు.

రాసీ జూలై 11 న అంటే తరువాత ఆదివారంకూడా ఇక్కడ చాలా దుకాణాలు తెరచే వుంచారు. దీన్నిబట్టి దుకాణదారులు అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్‌కు లంచం ఇచ్చి వుండవచ్చునని ప్రజలు అనుమానిస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు తోక్యంకలిగించుకోవాలని కూడా బెల్లంపల్లి పౌరులు డిమాండ్ చేస్తున్నారు.

మద్రాస్-విజయవాడ మధ్య బస్సులు

విజయవాడ, జూలై 14

మద్రాసు-విజయవాడ, మద్రాసు-కడప, మద్రాసు - హైదరాబాద్‌ల మధ్య అంతర రాష్ట్రరవాణాసేవలు ప్రవేశపెట్టాలని రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ సంకల్పించింది.

ఈ విషయాన్ని ఆర్. టి. సి. చైర్మన్ శ్రీకమాలుద్దీన్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

తమిళనాడు ప్రభుత్వంతో చర్చలుజరిపిందుకు అధికార్లు త్వరలో మద్రాసు వెళ్ళనున్నట్లు ఆయన అన్నారు.

విదేశీ అశ్లీల పత్రికలపై ప్రత్యేక కమిషన్

న్యూఢిల్లీ, జూలై 14

విదేశాలనుంచి వచ్చే పుస్తకాలు, పత్రికలు అశ్లీలంగా వున్నాయా లేవా అనే విషయాన్ని నిర్ణయించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తామని కేంద్రవిద్యామంత్రిత్వశాఖతో పర్యిస్తామని విదేశవాణిజ్యమంత్రి శ్రీ మిశ్రాకంగారోజు లోక్ సభలో ప్రకటించారు.

విద్యా మంత్రిత్వశాఖ ఇచ్చిన జాబితా ప్రాతిపదికపై ప్రస్తుతం కస్టమ్స్ అధికారులు విదేశీ పత్రికల, పుస్తకాల ప్రవేశాన్ని నిషేధిస్తున్నారు.

జనహత్యపై అల్పం

కలకత్తా, జూలై 13

"బంగ్లాదేశ్‌లో జనహత్య" అనే పేరిట మొదటి పోటోల అల్బంను కలకత్తా యూనివర్సిటీ ఇంగ్లాదేశ్ సహాయ కమిటీ నేడిక్కడ విడుదల చేసింది.

ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకు అల్బం 2000 కాపీలు వివిధ దేశాలకు పంపటం జరుగుతుందని ఎమిత ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ దీపేన్ చక్రవర్తి అన్నారు.

ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పాటుకు పాక్‌పై ఒత్తిడి

కెనడా విదేశాంగ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 13

తూర్పు బెంగాల్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు పాకిస్తాన్ ప్రభుత్వంపై తన వలుకుబడిని వినియోగించే విషయం కెనడా ప్రభుత్వం వివిధ మార్గాలను అన్వేషిస్తోంది.

భారత, పాకిస్తాన్‌లతో సహా ఈ దృష్టితోనే, వివిధ దేశాల ప్రభుత్వాలతోను, జరాన ప్రధాన కార్యదర్శితోను కెనడా సంబంధాలను వుంచుకొంటూంది.

బంగ్లాదేశ్ సమస్యపై కెనడా ప్రభుత్వ వైఖరిని విదేశాంగ మంత్రి మిచెల్ షార్ట్ అట్టావాలో జూలై 10 వ తేదీన గ్లోబ్ అండ్ మెయిల్ పత్రికకు వ్రాసిన లేఖలో స్పష్టంగానే వివరించారు.

జరాన ఆర్థ్యాన్ని తూర్పు బెంగాల్‌లో మానవతా దృష్టితో నిర్వహించే సహాయక కార్యక్రమాలను నిర్వహించాలని తమ ప్రభుత్వం కోరుతుందని షార్ట్ అన్నారు. శరణార్థుల సమస్యను పరిష్కరించేందుకు భారత దేశానికి ఎలాసహాయంచెయ్యాలి అనేదానిపై కూడా యితర దేశాలతో సంప్రతింపులు జరుపుతోందని అయన చెప్పారు.

పాకిస్తాన్‌లో ప్రజలచేత ఎన్నుకొనబడిన ప్రభుత్వాన్ని నెలకొల్పడమే యీ సమస్యకు మంచి పరిష్కార మార్గం అని అయన చెప్పారు.

అట్లూరి వెంకట్రామయ్య స్మారక నిధి

విజయవాడ, జూలై 13

విద్య, తదితర ప్రజాహిత కార్యక్రమాలకు వినియోగించేందుకై "అట్లూరి వెంకట్రామయ్య స్మారక నిధిని" ఏర్పాటు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు శ్రీ కె. యల్. యన్. ప్రసాద్ నేడిక్కడ తెలియజేశారు.

వెంకట్రామయ్య మృతికి శ్రీ ప్రసాద్ తన సంతాపాన్ని వెల్లడిస్తూ నెలకొక్క ప్రకటన చేశారు.

వెంకట్రామయ్య జ్ఞాపకార్థం ప్రజోపకరమైన కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతూ తనకు సంబంధం వున్న వివిధ వ్యాపార సంస్థలనుంచి విరాళాలతో స్మారక నిధికి లక్ష రూపాయలను యిస్తున్నట్లు ప్రకటించారు.

స్మారక నిధి నిర్వాహక సంఘంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి, డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, శ్రీ నండగోపాల్, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌లు సభ్యులుగా వుంటారు.

ఇంఫాల్, జూలై 13

ఇంఫాల్-దిమాపూర్ జాతీయ రహదారిలో మావో-దిమాపూర్‌ల మధ్య ఆరు ప్రదేశాల్లో కొండచరియలు కూలిపోవడంతో, మణిపూర్‌కు, మిగతా దేశానికి విన్నటి నుంచి రాకపోకల సంబంధాలు నిలిచిపోయాయి.

రాజకీయపరిష్కారానికై అమెరికా విజ్ఞప్తి

వాషింగ్టన్, జూలై 1.

తూర్పుబెంగాల్‌తో రాజకీయ పరిష్కారాన్ని కుదుర్చుకోవలసిందిగా అమెరికా ప్రభుత్వం పాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదనీ అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

ఈ విషయమై పాక్ ఉన్నతాధికారులతో తాము చాలా దఫాలు చర్చలు జరిపామని కూడా ఆయన అన్నాడు.

అయితే తూర్పు బెంగాల్‌లో శాంతి భద్రతలు నెలకొల్పడానికి తీసుకోవలసిన నిర్దిష్ట చర్యల వివరమేనీ అమెరికా ప్రభుత్వం పాక్ ప్రభుత్వానికి సూచించలేదు

అలాంటి సూచనలను తాముకాక ఇతరులు ఇవ్వడమే ఉపయోగకరంగా వుంటుందని అమెరికా అధికారులు భావిస్తున్నారు.

తూర్పుబెంగాల్ ఆర్థిక వ్యవస్థను పాక్ సేనలు ధ్వంసం చేశాయని విదేశసహాయాన్ని వినియోగించు కునేలకు చేసుకోడానికితూర్పు బెంగాల్‌కు కనీసంఒక్కసంవత్సరమైనా ఎట్టకుంటవితిలువుతూ ప్రపంచబ్యాంకిసమర్పించిన నివేదికను ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

తూర్పు బెంగాల్‌నుంచి పాక్ సైనికులను వుపసంహరించుకుని, వెంటనే పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తప్ప, అక్కడి మామూలు పరిస్థితులు ఏర్పడ్డం సాధ్యంకాదని ప్రపంచబ్యాంకి నివేదిక తెలుపుతున్న విషయాన్ని తమ ప్రభుత్వం దృష్టికి తీసుకున్నదని ఆ ప్రతినిధి చెప్పారు.

క్రీడావని

ఇంగ్లాండ్ విజయం

పాక్ జట్టుపై

లీడ్స్, (ఇంగ్లాండ్) జూలై 13

ఇంగ్లాండ్ పాకిస్తాన్‌ల మూడవ టెస్టులో ఇంగ్లాండ్ నేడు 25 పరుగులతో విజయాన్ని సాధించింది

పాకిస్తాన్ జట్టు ఒక దశలో నాలుగు వికెట్ల నష్టానికి 100 పరుగులు చేసి, విజయం సాధించేందుకు 70 పరుగులు మాత్రమే పొందవలసి వున్నది కాని చివరి 6 వికెట్లను 45 పరుగులకే పోగొట్టుకొని పాక్ ఓటమి పాలైంది మహమ్మద్ అత్యద్భుతంగా బాట్ చేసి 91 పరుగులు సాధించినప్పటికీ ఫలితం లేకపోయింది.

మూడు టెస్టులలో రెండు టెస్టులు డ్రాకాగా మూడవటెస్టులో ఇంగ్లాండ్ గెలుపొందింది.

వార్‌విక్ షైర్‌పై భారత్ విజయం

బర్మింగ్ హామ్, జూలై 13

భారత్ క్రికెట్ జట్టు వార్‌విక్ షైర్ జట్టును ఇన్నింగ్స్ మూడు పరుగులతో ఓడించి, పరువుదక్కించుకొని సాధించింది.

భారత్ నేడుతూ బాటింగ్ కొనసాగించి తన మొదటి ఇన్నింగ్స్‌లో 582 పరుగులు సాధించి నూతన రికార్డును నెలకొల్పింది. ఇంగ్లాండ్‌లో పర్యటించిన ఏ భారత్ జట్టు యింతవరకు యిన్ని పరుగులు సాధించలేదు

వార్‌విక్ షైర్ తన రెండవ ఇన్నింగ్స్‌లో 182 పరుగులకే ఆలౌట్ అయ్యింది. నేడే 3 వికెట్లు ప్రసన్న నాలుగు వికెట్లు సాధించి భారత్ విజయానికి కారకులయ్యారు.

ఇల్లింగ్‌వర్త్

పాకిస్తాన్‌పై విజయం సాధించిన ఇంగ్లాండ్ జట్టుకు నాయకత్వం వహించిన ఇల్లింగ్‌వర్త్ లార్డ్‌స్ టెస్ట్‌లలో ఆడే ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా నియమింపబడ్డాడు.



ఎల్.ఐ.సి.
సెంటెనరీ పాలసీ
స్థిరమైన ఆదాయం లేని
సామాన్యులకు
అందుబాటులో ఉండే పాలసీ!

భారతదేశంలో జీవిత భీమా ప్రారంభించి నూరు సంవత్సరాలైన సందర్భంలో జ్ఞాపక చిహ్నంగా ఎల్ ఐసి సామాన్య మానవుడి అవసరాలను తీర్చగల ఒక అసాధారణమైన పాలసీని ప్రవేశ పెట్టింది:

□ అది లాభాలతో కూడిన పాలసీ. పాలసీ రెండు సంవత్సరాలు నడిచిన తరువాత ఏ మూడు సంవత్సరాల కాలంలోనైనా ఒక సారి ప్రీమియం కట్టక పోయినప్పటికి పాలసీ అమల్లో వుంటుంది.

□ అది 18 నుంచి 55 సంవత్సరాల వయసు కల్గిన వారికి 15, 20 లేక 25 సంవత్సరాల వ్యవధులకు ఇవ్వబడును; అత్యధిక మెచూరిటీ వయస్సు 70 సంవత్సరాలు.

□ ఈ పాలసీ క్రింద రు. 1,000కు తక్కువ కాకుండా రు. 5,000కు మించకుండా ఇన్సూరెన్సు ఇవ్వబడును.

□ ప్రీమియం కట్టని సంవత్సరంలో క్లెయిమ్ తటస్థిస్తే కట్టనటువంటి ప్రీమియం మరియు దానిపై వడ్డీని మినహాయించిన తరువాత పాలసీ క్రింద ఇవ్వవలసిన మొత్తము సొమ్ము చెల్లించ బడును.

□ ప్రీమియం బకాయి పడిన ఏ సంవత్సరాంతమునైనా అట్టి ప్రీమియం కట్టని యడల భీమా చేసిన సొమ్ము మొత్తము నుండి బకాయి పడిన ప్రీమియం తగ్గించబడును. ఈ ప్రీమియం తరువాత కట్ట వచ్చును. అప్పుడు భీమా మొత్తము నుంచి తగ్గించిన ప్రీమియంను చేర్చి దానిని యథాస్థితికి తీసుకొని రాబడును.

సెంటెనరీ పాలసీ స్థిరమైన ఆదాయము లేని వ్యక్తులకు ఎంతో అనువైనది.

జీవిత
భీమాకు
ప్రత్యామ్నాయం
శూన్యం

PRATIBHA-254-3 Te

విశాలాంధ్ర విజ్ఞానసమితితరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: నేమురుపల్లి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర అర్జున ప్రింటర్స్, విజయవాడ-4. R. No. 1138

రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
విశ్వభారతి ప్రొడక్షన్స్
శ్రీమంతుడు
ఇళ్ళకూలిన ప్రత్యక్ష సాక్ష్యం నిర్మాత జి. రాధాకృష్ణమూర్తి

శ్రీ లక్ష్మీటాకీస్, శేషమహల్	విజయవాడ
నాజ్, నాజ్ అప్సర	గుంటూరు
ప్రభాత్, నవరంగ్	విశాఖపట్నం
స్వామీటాకీస్, శ్యామలాటాకీస్	రాజమండ్రి
వెంకటేశ్వరటాకీస్, విజైటాకీస్	కాకినాడ
శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్, విశ్వశాంతి	ఏలూరు
మినర్వాటాకీస్, థియేటర్ నవకళ	మచిలీపట్నం
శ్రీరామ్, న్యూటాకీ పిక్చర్ ప్యాలెస్	నెల్లూరు
మారుతీటాకీస్	భీమవరం
నీలామహల్	గుడివాడ
శ్రీ సత్యనారాయణటాకీస్	తెనాలి
వెంకటేశ్వర	విజయనగరం
శ్రీ ప్రమీలామహల్	అనకాపల్లి
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	పార్వతీపురం
శ్రీనివాసమహల్	బాపట్ల
భవానీ థియేటర్	చీరాల
వెంకటేశ్వరటాకీస్	తణుకు
రేలంగి చిత్రమందిర్	తాడేపల్లిగూడెం
గజలక్ష్మి ప్యాలెస్	పాలకొల్లు
చాంద్‌టాకీస్	కర్నూలు
ఐ. ఎస్. మహల్	తిరుపతి
సంగం	బళ్ళారి
శ్రీకంఠం	అనంతపురం
సాయిబాబా	కడప
వెంకటేశ, రీగల్	హైద్రాబాద్
అలంకార్	సికింద్రాబాద్
రామాటాకీస్	వరంగల్
అశోక్‌టాకీస్	నిజామాబాద్
నటరాజ్ థియేటర్	మహబూబ్‌నగర్
అంబేపిక్చర్ ప్యాలెస్	ఖమ్మం
విజయకుమార్ పిక్చర్ ప్యాలెస్	ప్రొద్దుటూరు
మెహబూబియాపిక్చర్ ప్యాలెస్	ఆదోని
లక్ష్మీటాకీస్	చిత్తూరు
భవానీటాకీస్	దర్శాకెమిడి

నవయుగ

మైసూరు-వాణీరిలీజ్, ఒరిస్సా-నార్త్-నాగేశ్వర్ పిక్చర్స్

వైద్య ఉద్యోగులపై పగసాధింపు చర్యలు

హైద్రాబాద్ శాఖ విమర్శ: ఈ నెల 15 న ప్రదర్శనలు

హైదరాబాద్, జూలై 13

రాష్ట్ర ఉద్యోగులు 48 రోజులపాటు సమ్మె జరిపినప్పటినుంచి వివిధ అనుపత్రులలోనూ, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆఫీసులోను అధికారులు ఉద్యోగులపై ఎగ సాధింపు చర్యలు తీసుకుంటున్న విషయంపట్ల ఆంధ్రప్రదేశ్ వైద్యఉద్యోగుల యూనియన్ హైదరాబాద్ బ్రాంచ్ కౌన్సిల్ నేడిక్కడ తన విచారాన్ని వ్యక్తంచేసింది. ఉద్యోగులపైన అనవసర జరిమానాలు విధించడం, బదిలీలు చేయడం, ఎలాంటి అధికారాలు లేకపోయినా వారిపై ఛార్జిషీట్లు జారీ చేసి వారికి ఉద్యోగాలనుండి సస్పెండ్ చేయడం వగైరా పేరింపు చర్యలను ఉద్యోగులను గురిచేస్తున్నారని ఆ కౌన్సిల్ విమర్శించింది.

ఇటువంటి ఉద్యోగ వ్యతిరేక చర్యలను అరికట్టడానికి ఇటులుగా అనుసరిస్తున్న అధికారులను ఆరోగ్యశాఖ డైరెక్టరేట్ ప్రోత్సహిస్తున్నదని కౌన్సిల్ విమర్శించింది.

ఈ ఎగ సాధింపు చర్యలను నిరసిస్తూ ఈనెల 15 వ తేదీన డైరక్టరేట్ ఆఫీసు ఎదుట పెద్ద ప్రదర్శన నిర్వహించడానికి వైద్యఉద్యోగుల యూనియన్ హైదరాబాద్ బ్రాంచి కౌన్సిల్ నిర్ణయించింది. సమాజ ప్రాంతంలో సోషలిస్టు అనుకరణస్మృతికి శ్రీకారాంతి పలికాలని.

పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లుపై విమర్శ

మహమ్మద్ హబీబుల్లా అధ్యక్షతన నేడిక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ వైద్యఉద్యోగుల యూనియన్ హైదరాబాద్ బ్రాంచ్ కౌన్సిల్, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడబోయే పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లుపట్ల తమ విమర్శించింది. కార్మికవర్గం ఎంతోకాలంపోరాడి సంపాదించుకున్న హక్కులను హరించడానికి మాత్రమే ఈ "బ్లాక్ బిల్లు" ఉపయోగపడుతుందని కౌన్సిల్ అంచనా వేసింది.

ప్రభుత్వం తక్షణమే ఈ "బ్లాక్ బిల్లు"ను ఉపసంహరించుకుని పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించడానికి చర్యలు తీసుకోవాలని ఆ కౌన్సిల్ డిమాండ్ చేసింది.

హైదరాబాద్-నాగపూర్‌ల మధ్య డీలక్స్ బస్సులు

హైదరాబాద్, జూలై 13

హైదరాబాద్-నాగపూర్‌ల మధ్య ఈనెల 15 వ తేదీ నుంచి ఎ. పి. యస్. ఆర్. టి. సి. డీలక్స్ బస్సులను నడుపుతుంది.

ఈ బస్సులు రాజీగుంట, కామారెడ్డి, ఆర్మూర్, నిర్మల్, ఆదిలాబాద్, పెన్గంగ, (కాపై) ఎంద్రిరేవుల మీదుగా నడుపబడతాయి.

ఈ బస్సు హైదరాబాద్‌లో సాయంత్రం 8 గంటలకు బయలుదేరి నాగపూర్‌కు మరుసటిరోజు ఉదయం 8½ గంటలకు చేరుకుంటుంది. నాగపూర్‌లో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6½ గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

హైదరాబాద్ నుంచి నాగపూర్‌కు వెళ్ళే దూరటిక్కెట్లను ఈనెల 14 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి, సాయంత్రం 8 గంటల వరకు హైదరాబాద్ బస్సుస్టాండ్‌లో రిజర్వు చేసుకోవచ్చు.

ఇటువంటి ఏర్పాట్లనే నాగపూర్ బస్సు డిపోలో కూడా చేయబడుతున్నవి.

బస్సు నదిలోపడి 50 మంది మృతి

రావల్పిండి, జూలై 14

ఇస్లామాబాద్ 290 కి.మీ దూరంలో సింధు నదిపై నిర్మించబడిన బస్సు స్టాండ్ నదిలో పడిపోవడంతో 50 మంది వ్యక్తులు మరణించినట్లు, మరో 11 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు 2 మృతదేహాలు మాత్రమే కనుగొనబడినవి. ప్రయాణికుల జాబితా లభించలేదు. బస్సు బ్రేకులు పనిచేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర యూనివర్సిటీ

వాల్తేరు, జూలై 14

1971 మే నెలలో నిర్వహించిన యీ క్రింది పరీక్షల ఫలితాలు.

ఎం. యస్‌సి. (ఫైనల్)

బ్రాంచి II కెమిస్ట్రీ

ప్రథమశ్రేణి: 47 48 50 నుండి 56 350 నుండి 55 57 నుండి 61 63 64 71 నుండి 85 88 నుండి 95

ద్వితీయశ్రేణి: 300 65 96

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు, స్యూక్లియర్ కెమిస్ట్రీ స్పెషలైజేషన్ అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

48 49 345 నుండి 49 62 87

యం. యస్‌సి.

(న్యూక్లియర్ ఫిజిక్స్) ఫైనల్

ప్రథమ శ్రేణి 566 నుండి 70 74 75 77 79 80

ద్వితీయశ్రేణి 571 72 82

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

554 నుండి 565 573 578 583

ఎం. ఏ.

(బ్రాంచి II-ఫిలాసఫీ (ఫైనల్)

ప్రథమ శ్రేణిలేదు.

ద్వితీయ శ్రేణి: 1167 70 87.

తృతీయ శ్రేణి: 125 1172 80 81 84.

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

1163 66 68 71 73 నుండి 79 80-నుండి 82.

బ్రాంచి IX సంస్కృత భాష లిటరేచర్ (ఫైనల్)

ప్రథమ శ్రేణి: 2063 67 83.

ద్వితీయ శ్రేణి: లేదు.

తృతీయ శ్రేణి: 2064.

ఈ నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

2063 2064.

బ్రాంచి X తెలుగు భాష లిటరేచర్ ఫైనల్

ప్రథమ శ్రేణి: 784 88 90 93 2204 07 16 17 22 40.

ద్వితీయ శ్రేణి: 7-9 81 91 95 97 800 01 02 03 04 06 08 11 13 14 16 20 30 31 42 43 45 46 2206 09 10 11 12 13 14 15 19 20 21 23 25 24 27 28 30 41 32 3 35 37 38 43 44 54 55 56 57 58 60 61 67.

తృతీయ శ్రేణి: 812 21 22 26 27 33 34 35 36 37 39 40 50 51 2203 20.ఎ 45 47 51 52 53 59 68.

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

789 791 782 783 785 787 787 790 792 794 805 807 809 819 817 818 828 8-2 846 2201 2201 2202 2203 2205 2218 2224 2221 2233 2236 2233 2241 2242 2246 2265 9266

బ్రాంచి XI హిందీ భాష లిటరేచర్ ఫైనల్

ప్రథమ శ్రేణి: 3321 22 24 26 27 29 32 34 37 42 43.

ద్వితీయ శ్రేణి: 865 64 2323 25 25ఎ 30 39 44 48 50 51 54.

తృతీయ శ్రేణి: 867.

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

864 69 2320 28 31 33 34 35 40 45 46 47 52 53 55.

అప్లయిడ్ ఎకనామిక్స్-ఫైనల్

ప్రథమ శ్రేణి: 2462 63 81.

ద్వితీయ శ్రేణి: 2461 63 66 63 70.

తృతీయ శ్రేణి: 2470 73 76 77.

ఈ క్రింది ఫలితాలు తదుపరి ప్రకటించబడును.

2451 57 58 59 60 64 65 67 71 72 74 75 78 80.

సైకాలజీ-ఫైనల్

ప్రథమ శ్రేణి: 2494.

ద్వితీయ శ్రేణి: 2491 92 93 95 96 97.

జూనియర్ పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా (సంస్కృతంలో)

ప్రథమ శ్రేణి: 30

ద్వితీయ శ్రేణి: 40

తృతీయ శ్రేణి: 34 37

యీ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

28 29 31.ఎ 32 33 35 36 37 38 41

సీనియర్ పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా (సంస్కృతంలో)

ప్రథమ శ్రేణి: 41 46

ద్వితీయ శ్రేణి: 44 47 49

తృతీయ శ్రేణి: లేదు.

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

42 43 48

మహబూబ్‌నగర్ వరంగల్‌లలో "లేడీస్ గిల్డ్"ల ఏర్పాటు

హైదరాబాద్, జూలై 13

వరంగల్, మహబూబ్‌నగర్‌లలో త్వరలో "లేడీస్ గిల్డ్" అను అంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేయు తలపెట్టినట్లు కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ పి. మోహనరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ప్రతి గిల్డ్‌లోనూ 10 చిన్న పారిశ్రామిక యూనిట్‌లు వుంటాయని ఆయన చెప్పారు.

ఈ కార్పొరేషన్ ఇంతకుముందు మన్నే ఎర్రిలో ఒక గిల్డ్‌ను ఏర్పాటు చేసింది. 40 కి పైగా దరఖాస్తులు వచ్చాయి. 15 రోజులలోపుగానే ఈ దరఖాస్తులను ఆమోదించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఐ. టి. ఐ లో శిక్షణ పొందిన మహిళలు, లేక ప్రత్యేక పరిశ్రమలో అనుభవం గల మహిళలు ఈ గిల్డ్‌లో చేరేందుకు అర్హులని ఆయన చెప్పారు.

మహిళలిలోని పరిశ్రమలను అధిక సహాయం చేయుటానికి హైదరాబాద్ స్టేట్ బ్యాంకు స్వాగతాయోగా అంగీకరించింది అని ఆయన చెప్పారు. వరంగల్, మహబూబ్‌నగర్‌లలో కూడా పరిశ్రమలకు అధిక సహాయం చేసేందుకు హైదరాబాద్ స్టేట్ బ్యాంకు అంగీకరించింది అని ఆయన తెలిపారు.

ప్రతి పంటలో ప్రపంచ రికార్డు

మైసూర్ రైతుచే

బెంగుళూరు, జూలై 13

మైసూర్ రాష్ట్రంలోని బళ్ళారి జిల్లాకు చెందిన వలేహూరి గ్రామరైతు శ్రీ యస్. నాగయ్యరెడ్డి యకరానికి 35 క్వింటాళ్ల ప్రతి పండించి ప్రపంచ రికార్డు నెలకొల్పినట్లు నిడిక్కడ వెలువడిన అధికార ప్రకటన తెలిపింది.

హైబ్రిడ్-4 రకం ప్రతిని ఈ రైతు పండించినట్లు ఆ ప్రకటన తెలిపింది.

ఎకరా సాగుకు, ఇతర ఖర్చులకు ఈ రైతు రు. 1125 ఖర్చు చేశాడు. క్వింటాల్ ప్రతికి 300 రూపాయల చొప్పున 35 క్వింటాళ్ళకు రు-10,500 వస్తాయిందట.

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలోని 70 వేల ఎకరాలలో ఈ రకం ప్రతిని పండించినట్లయితే, ప్రతిసంవత్సరం మనం దిగుమతి చేసుకునే రు 90 కోట్ల నుంచి రు 100 కోట్ల ప్రతిని నిలిపివేసుకొనే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేసినట్లు ఆ ప్రకటన తెలిపింది.

తూర్పు జర్మనీకి ఛాద్ గుర్తింపు

బాన్ కలవరం

బెర్లిన్, జూలై 14

మధ్య ఆఫ్రికా దేశమైన "ఛాద్" తూర్పు జర్మనీని గుర్తించి, పూర్తి దౌత్య స్థాయి సంబంధాలు ప్రారంభించింది. తూర్పు జర్మనీని గుర్తించిన మొదటి దేశం ఛాద్ 30 వ దేశం.

జూలై 10 వ తేదీన యీ విషయం బెర్లిన్‌లోనూ పోర్‌లామి (ఛాద్ రాజధాని) లోనూ ప్రకటించారు.

"పశ్చిమదేశాల దుష్ప్రచారాన్ని చేదించుకుని తూర్పు జర్మనీ పురోగమిస్తుంది. శోషణరహిత ప్రపంచం వెలుగులోకి వస్తే అనేక దేశాలతో సంబంధాలు పెట్టుకుంటోంది" అని కొరోలోంబ్రాకేమే తూర్పుజర్మనీ విదేశాంగ మంత్రి పీటర్ ఫ్రోలిక్ అన్నాడు.

ఆఫ్రికాలో ఛాద్, తూర్పు జర్మనీని గుర్తించినందున పశ్చిమ జర్మనీకి కన్ను బద్దలయి సహజమే: ఈ విషయాన్ని బాన్ "పదేపదే ఆలోచించగా ఎరిగిస్తున్నామని పశ్చిమ జర్మనీ ప్రకటించింది.

ఒక పశ్చిమ ఫ్రెంచి దేశంలో విశ్రాంతి తీసుకుంటున్న ఛాద్ రాయబారిని హడావుడిగా వెనక్కి రప్పించారు.

పోర్‌లామిలో జరిగిన ఒక సభలో ఛాద్ విదేశాంగమంత్రి బాబాహానా ప్రసంగించాడు. "నవ్య స్వాతంత్ర్య సార్వభౌమ దేశంగా పశ్చిమ జర్మనీకి వెలుపలనున్న దేశాలతో సంబంధాలు పెట్టుకోవడం మా కర్తవ్యం" అని అయన స్పష్టీకరించాడు గత 7 సంవత్సరాలుగా పోషణిస్తూ దేశంలో ఛాద్ సంబంధాలు ఎంతో లాభదాయకంగా ఉన్నాయని రుజువయిందన్నారు.

తూర్పు జర్మనీతో సంబంధాలవల్ల ఛాద్ తన ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపుటీకం చేసుకుని, సామ్రాజ్యవాదదేశాల సమావేశకవాన దోపిడీ విస్తరణను ఎదుర్కొనగలనడంలో సందేహం లేదని బాబాహానా అన్నారు.

బీహారు సచివాలయ ఉద్యోగుల సమ్మె విస్తరణ

ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు

పాట్నా, జూలై 13

బీహారు సచివాలయం, హైకోర్టులలో పనిచేసే నాన్ గజిటెడ్ ఉద్యోగులు ప్రారంభించిన నిరవధిక సమ్మె పాట్నాలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు కూడా విస్తరించింది.

సచివాలయంలోనూ, హైకోర్టులోనూ సమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతమైందని ఉద్యోగుల కార్యాచరణ కమిటీ ప్రతినిధి ఒకరు తెలియ చేశారు.

భారతీయ విద్యాభవన్
బాపూజీ నగర్
పాలిటెక్నిక్ (మహిళలకు) అడ్మిషన్స్
అవకాశం, 8 నుండి 10 తరగతులు. రెగ్యులర్ కోర్సు మరియు ఉద్యోగ అనుభవం. దోపిడి లేని విద్యాభ్యాసం. ఫీజు నెలకు 40/- లు మాత్రమే. 21-7-71 తేదీలో ప్రవేశ పరీక్ష జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థినులు చేరగలరు. పూర్తి వివరాలకు మార్గం: రాజమండ్రి-విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, తణుకు.
సుందరం మేనేజర్

తెలుగు తరగతులు!
పారశ్య

సుఫలా ఎరువులను వాడి
అధిక దిగుబడిని, హెచ్చు లాభాలను పొందండి





సుఫల—సంకీర్ణ రసాయన ఎరువులు అన్ని పైర్లకు సంకరజాతి పైర్లకు, అధిక దిగుబడి నిచ్చే వంగడములకు సాటిలేని ఎరువు.
ప్రధాన పోషకపదార్థములు నత్రజని, భాస్వరము, పొటాష్ కాక ఉపాహార పదార్థములు కేల్షియం, మెగ్నీషియం, సల్ఫర్ కూడ వీటిలో మిళితమై యున్నది, రసుక సుఫలను వాడి భూసారమును పెంపొందించుటయేగాక అధిక దిగుబడి కూడ సాధించండి.

సుఫలా
15:15:15 (గులాబి)
18:18:9 (పసుపు)
20:20:2 (బూడిద)
రంగులలో

ఉచిత సూసార పరీక్షకు వ్యవసాయ విషయాల సంప్రదింపులకు ప్రాంతీయ ఆఫీసు—
ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి., బ్రాంచ్ యూనిట్
ఏరియా ఆఫీసు: 5-10-173 పాత సైదాబాద్ రోడ్, హైద్రాబాద్-4.

FRATIBHA-203-10-TEL

2 వ వారం
శ్రీకృష్ణా ఫిలింస్ సమర్పించు
నమ్మకద్రోహులు
దర్శకత్వం: కె. విజయన్. కుటుంబరావు నిర్మాతలు: డా॥ వి. సుబ్బారావు, వి. మనోహరబాబు

అంధ్ర: విజయా పిక్చర్స్, నటన: నవభారత్
బెంగుళూరు: శ్రీకృష్ణా ఫిలింస్, మైసూరు: సుధాచిత్ర